# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 28-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:129 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### హరిద్వార్ లో విషాదం..

ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మానసాదేవి ఆలయంలో తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు చనిపోయారు. మరికొందరికి గాయాలయ్యాయని సమాచారం. శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం ఆలయానికి భక్తులు పోటెత్తారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో క్యూలైన్ లో తోపులాట చోటుచేసుకుందని తెలుస్తోంది.

### టీమిండియాకు ఊరట..

మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ గాయపడిన వికెట్ కీపర్–బ్యాటర్ రిషబ్ పంత్ ఐదవ రోజు బ్యాటింగ్‌కు వస్తాడని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ తెలిపాడు. "రిషబ్ రేపు బ్యాటింగ్ చేస్తాడు" అని నాలుగో రోజు స్టంప్స్ తర్వాత కోటక్ పేర్కొన్నాడు. కాగా, రెండో రోజు బ్యాటింగ్ చేస్తున్న సమయంలో పంత్ కుడి పాదానికి తీవ్ర గాయమైన విషయం తెలిసిందే.

తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి
## బాంబు బెదిరింపు

- పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్ కాల్
- సీఎం నివాసంలో బాంబు పెట్టామన్న అజ్ఞాత వ్యక్తి
- భారీ ఎత్తున తనిఖీలు చేసిన పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్
- ఏమీ లేదని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం
- బెదిరింపు కాల్ పై దర్యాప్తు


02



ఇందిరమ్మ ఇండ్లు
## చారిత్రాత్మక పథకం

### ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
- రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది...
- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..
- ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం
- విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చ
- వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలి
- ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తాం


09

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది.


సీఎం రమేశ్ తో కేటీఆర్ చర్చకు
## సిద్ధంగా ఉండాలి

- కేటీఆర్, సీఎం రమేశ్ మధ్య మాటల యుద్ధం
- తన వల్లే కేటీఆర్ సిరిసిల్లలో గెలిచాడన్న సీఎం రమేశ్
- కేటీఆర్ గురించి సీఎం రమేశ్ చెప్పింది నిజమే
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్


02

శ్రీకాళహస్తి ఆలయంలో
## పాము కలకలం

- రాహుకేతు ఆలయంలో 7 అడుగుల పాము
- అటవీ సిబ్బందికి సమాచారం అందించిన ఆలయ వర్గాలు
- పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలేసిన అటవీ సిబ్బంది



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని రాహుకేతు ఆలయంలో పాము కలకలం రేగింది. ఆలయ ప్రాంగణంలోకి 7 అడుగుల పొడవున్న పాము ప్రవేశించడంతో భక్తులు హడలిపోయారు. రాహుకేతు పూజల్లో పాల్గొనే మండపం మెట్ల వద్ద పామును చూసిన భక్తులు భయంతో పరుగులు తీశారు. దాంతో ఆలయ అధికారులు అటవీ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీ సిబ్బంది ఆ పామును చాకచక్యంగా పట్టుకుని సంచిలో బంధించారు. దాన్ని సమీపంలోని అటవీ ప్రాంతంలో వదిలేశారు.

రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు...
## చేతలు కావాలి

- నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజనింగ్
- అస్వస్థతకు గురైన బాలికలు
- బాలికలను పరామర్శించిన బీఆర్ఎస్ నేత హరీశ్ రావు


02

ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు
## సత్తా చాటాయి

- నిన్న తమిళనాడులో పర్యటించిన ప్రధాని మోదీ
- పలు ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని
- భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల గూళ్లను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయన్న మోదీ



జూలై27,(నిజం చెపుతాం) ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. తమిళనాడులోని తుత్తుకుడిలో నిన్న పలు ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇప్పుడు భారత ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మిషన్ మాన్యుఫ్యాక్చరింగ్'పై గట్టి దృష్టి పెట్టిందని అన్నారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'లో మేక్ ఇన్ ఇండియా శక్తిని ప్రజలు ప్రత్యక్షంగా చూశారని ఆయన అన్నారు.




స్కూలు పిల్లల పాఠ్యాంశంగా
## 'ఆపరేషన్ సిందూర్'

పాఠ్య పుస్తకాలలో చేర్చనున్న ఎన్ సీఈఆర్టీ

జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి అనంతరం భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. సరిహద్దులతోపాటు పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టింది. అర్ధరాత్రి పూట 23 నిమిషాల పాటు జరిగిన ఈ ఆపరేషన్ లో మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసినట్లు సైన్యం ప్రకటించింది.

స్పెర్మ్ డొనేషన్
## దందా..

- అహ్మదాబాద్ లో సంతాన సాఫల్య కేంద్రం, హైదరాబాద్ లో వీర్యం సేకరణ



హైదరాబాద్,జూలై27,(నిజం చెపుతాం) సికింద్రాబాద్ లో సంతానం కోసం వెళ్లిన దంపతులకు వేరొకరి వీర్య కణాలతో చికిత్స చేసిన టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాకం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. డీఎన్ఏ టెస్టుతో సదరు టెస్ట్ ట్యూబ్ సెంటర్ భాగోతం బయటపడగా.. నిర్వాహకులపై బాధిత దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో
## రైతు మృతి..

- ఏనుగులు సంచరించే మార్గాలపై పర్యవేక్షణ ఉంచాలి
- ఏనుగుల దాడిలో రైతు మృతి పట్ల పవన్ కల్యాణ్ విచారం
- పరిహారం చెల్లించాలని అధికారులకు సూచన
- తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం



జూలై27,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్‌లో జనావాసాల్లో ఏనుగుల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏనుగులు సంచరించే మార్గాలపై పర్యవేక్షణ ఉంచాలని స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల దాడిలో మరో రైతు మరణించిన ఘటన తర్వాత, ఆయన ఈ సమస్యను తీవ్రంగా పరిగణించారు.

తెలంగాణ ఉన్నంత వరకు
## బీఆర్ఎస్ ఉంటుంది


02

- బీఆర్ఎస్ విలీనం కోసం ప్రయత్నించారంటూ సీఎం రమేశ్ ఆరోపణ.. స్పందించిన కేటీఆర్
- విలీనం చేసే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- ఇది పసలేని వాదన అంటూ వ్యాఖ్యాలు

భారతరత్న కలాంకు ప్రధాని
## మోదీ ఘన నివాళి

- మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ నివాళి
- కలాం స్ఫూర్తిదాయక దార్శనికుడు, గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడిన మోదీ
- యువతకు ఆయన ఆలోచనలు ఎంతో ప్రేరణ ఇస్తాయని 'ఎక్స్' లో పోస్ట్


02

## ఎలక్ట్రిసిటీ ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో అధికారులను బదిలీ చేయాలి

**- సి పి ఐ. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యం డి, మైనోద్దిన్.**



డిండి,జులై 27 నిజంచెపుతాం :గత 15 ఏళ్లుగా ఎలక్ట్రిసిటీ ట్రాన్స్కో డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న అధికారులు తిష్ట వేసి కూర్చున్నారని,సదరు అధికారులు పనిచేయకుండా గ్రామాల్లో రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని, ప్రజాసమస్యలను గాలికి వదిలేసి మొద్దు నిద్రపోతున్న అధికారులను , ప్రజా సమస్యలను పట్టించుకోకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను తక్షణమే ఉన్నతాధికారులు ఏళ్ల తరబడి తిష్ట వేసిన ట్రాన్స్కో విద్యుత్ అధికారులను బదిలీ చేయాలని సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్ జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులను ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

**దేవతల చెరువుకు మరమ్మతులు చేయాలి...**

డిండి మండలంలోని కందుకూరు గ్రామంలో ఉన్నటువంటి దేవతల చెరువుకంప చెట్లతో కురుకుపోయి ఉందని రైతులు, ప్రజలు వెళ్లలేని విధంగా కంపచెట్లు వెలిశాయని ఇరిగేషన్ అధికారులు స్పందించి దేవతలు చెరువు పై ఉన్న కంపచెట్లను తొలగించి తూముకు మరమ్మతులు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనొద్దిన్ అధికారులను కోరారు.బి

## ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ జులై 27(నిజం చెప్తాం) మిర్యాలగూడ పట్టణంలో ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ శాగజయ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల లో తీసుకెళ్లాలని 18 నెలలు 18 పథకాలు 18 రోజులు అనే కార్యక్రమాన్ని మిర్యాలగూడలో చేపట్టారు గత పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల పట్ల ఏ సంక్షేమ పథకాలు ఇవ్వలేదని మరియు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు అదేవిధంగా ఇచ్చినటువంటి హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఉన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి పథకాలు ఇందిరమ్మ ఇల్లులు సన్న బియ్యం పంపిణీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2 లక్షల రుణమాఫీ రైతులకు ఇలాంటివి మరెన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజలకు తెలియపరచాలని ఈ కార్యక్రమాన్ని



చేపట్టారు ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ శాఖ జలంధర్ రెడ్డి జంపాల రమణయ్య మాల్యాద్రి శ్రీకాంత్ గడ్డమీద సైదులు శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు

## ఫోటో - వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపిక.

**- మండలఅధ్యక్షులుగా మచ్చ రవి**

నేరేడుచర్ల, జులై 27(నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం ఫోటో %ఢ% వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక ఆదివారం జరిగింది అధ్యక్షులుగా మచ్చ రవిప్రధానకార్యదర్శిగాశివకోటినరసింహచారి,కోశాధికారిగా నీలా సందీప్, ఉపాధ్యక్షులు బెంజిమెన్, ఇంజమూరి శంకర్, ఎస్కే లతీఫ్, ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఫోటో గ్రాఫర్ల సంఘం సలహాదారులు ఉద్దోజు శ్రీనివాస్ చారి అధ్యక్షులు చందమల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగినది మండల ఫోటోగ్రాఫర్లు మాజీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటేశ్వర్లు మధుబాబు సురేష్ సతీష్ అవేజు,తదితరు ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది



## పెన్షనర్ల భవనంలో సామూహిక జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల, జూలై 27 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జూలై నెలలో జన్మించిన విశ్రాంత ఉద్యోగులు నిమ్మల పాండురంగయ్య, గుండ్రెడ్డి సైదిరెడ్డి, శ్రీరాములు, స్వరాజ్యలక్ష్మి, అందే అరుణ, పాతకోటి లచ్చయ్యలను స్థానిక పెన్షనర్ల భవనంలో శాలవాలు, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, సత్యనారాయణ, బుద్ధారెడ్డి, రామస్వామి, సుందరయ్య, రంగారెడ్డి, కలమ్మ, కాంతమ్మ, కృష్ణారావు తదితరులు ఉన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నాగారం జులై 27.నిజం చెపుతాం నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన చేను శివ ,కల్లెట్లపల్లి మనోజ్ కు సీఎం సహాయ నిధి చెక్కు మంజూరు కాగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం ఆదివారం పనిగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క సిరెడ్డి రామిరెడ్డి 60.000,మరియు 24.000, రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందని, నిరుపేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ రావుల సత్తయ్య,ముదిరెడ్డి శేఖర్ రెడ్డి,విశాఖ వెంకటరెడ్డి,బత్తుల కరుణాకర్,మాజీ వార్డ్ నెంబర్ కల్లేట్లపల్లి రమేష్,వళ్ళలా



రామయ్య,జంపాల రవి,యాట భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మందుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన మహేష్, చుక్క మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## చేయూత పెన్షన్లు వెంటనేఅందించాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు**

నేరేడుచర్ల, జూలై 27 (నిజం చెపుతాం న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పెన్షన్లు ప్రభుత్వం వెంటనే అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుధనుంజయనాయుడు డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతున్న ఇంత వరకు చేయూత పెన్షన్ల పంపిణీ విషయంలో ఎటువంటి చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు చేయూత పెన్షన్లు పంపిణీ చేయాలని, ఇప్పుడు కొత్తగా ఐరీష్ విధానంతో ఇస్తామని ప్రకటిచారని, ఈపద్ధతిలోనైనా లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో యల్లబోయిన సింహాద్రి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## భారతరత్న కలాంకు ప్రధాని మోదీ ఘన నివాళి..

భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కలాం ఒక స్ఫూర్తిదాయక దార్శనికుడని, గొప్ప శాస్త్రవేత్త అని, ఆదర్శవంతమైన దేశభక్తుడని ప్రధాని కొనియాడారు. దేశ యువతకు ఆయన ఆలోచనలు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు.ఆదివారం కలాం వర్ధంతి సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ '%శ%' ద్వారా స్పందించారు. "మన ప్రియతమ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఆయన వర్ధంతి నాడు నివాళులర్పిస్తున్నాను. దేశం పట్ల ఆయనకున్న అంకితభావం ఆదర్శప్రాయం. అభివృద్ధి చెందిన, బలమైన భారత్‌ను నిర్మించేందుకు ఆయన ఆలోచనలు దేశంలోని యువతను ప్రేరేపిస్తాయి" అని మోదీ తన పోస్ట్‌లో రాశారు. రాష్ట్రపతి కాకముందే "రాష్ట్ర రత్న"గా ప్రజల మన్ననలు పొందిన అరుదైన వ్యక్తి కలాం అని గతంలో మోదీ ప్రశంసించిన విషయం తెలిసిందే.భారతదేశ 11వ రాష్ట్రపతిగా 2002 నుంచి 2007 వరకు సేవలందించిన డాక్టర్ కలాం, నిరాడంబర జీవితం, నిష్పక్షపాత వైఖరితో ప్రజలందరి గౌరవాన్ని పొందారు. 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన ఆయన, దేశ రక్షణ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారు. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిసైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు నేతృత్వం వహించి అగ్ని, పృథ్వీ వంటి శక్తివంతమైన క్షిపణుల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 1998లో జరిగిన పోఖ్రాన్-%××% అణు పరీక్షల్లోనూ ఆయన ముఖ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.

## తెలంగాణ ఉన్నంత వరకు బీఆర్ఎస్ ఉంటుంది

తెలంగాణ ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని, తమ పార్టీని మరే ఇతర పార్టీలోనూ విలీనం చేసే ప్రశ్నే లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ చేసిన ఆరోపణలకు కేటీఆర్ పై విధంగా స్పందించారు. బీఆర్ఎస్ విలీనం అనే అంశం పసలేని వాదన అని కొట్టిపారేశారు. రాజకీయ ఇరకాటంలో పడిన ప్రతిసారీ బీజేపీ, కాంగ్రెస్ లు ఈ విలీనం అంశాన్ని తీసుకువస్తుంటాయని విమర్శించారు. స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు విలీనం అంశం తెరపైకి తెచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం రమేశ్ ఇద్దరూ కలిసి వస్తే తాను చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలి

నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడలోని బాలిక వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరగడంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు స్పందించారు. ఫుడ్ పాయిజన్ కు గురై చికిత్స పొందుతున్న బాలికలను హరీశ్ రావు నేడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మాటలు కాదు... చేతలు కావాలని స్పష్టం చేశారు. "గతంలోనూ ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరిగితే, మరోసారి ఇలాంటివి చోటుచేసుకుంటే చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు... మరి ఉయ్యాలవాడ ఘటన ఎలా జరిగింది? సీఎం ఆదేశాలు అధికారులు పాటించడం లేదా? ఢిల్లీకి వెళ్లడానికి దొరికిన సమయం, విద్యార్థుల సమస్యలపై మాట్లాడేందుకు దొరకదా? ఫుడ్ పాయిజనింగ్ అంశాన్ని అసెంబ్లీలో చర్చకు పెట్టాలి... మానవ హక్కుల కమిషన్, హైకోర్టు వీటిని సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలి... రేవంత్ రెడ్డీ... మాపై కోపం ఉంటే మమ్మల్ని జైల్లో పెట్టండి... అంతేగానీ విద్యార్థుల భవిష్యత్ తో ఆడుకోకండి" అంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు.ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. నివాసం లోపల, బయట అణువణువు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాల్లోని భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. బాంబు డిటెక్షన్, డిస్పోజల్ బృందాలు సుమారు గంటన్నర పాటు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి.సుదీర్ఘ తనిఖీల అనంతరం, ఎలాంటి పేలుడు పదార్థాలు లేదా అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదు. ఇది కేవలం నకిలీ బెదిరింపు కాల్ అని అధికారులు నిర్ధారించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఈ తప్పుడు బెదిరింపు కాల్ వెనుక ఎవరున్నారనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్ చేసిన ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు.

## సీఎం రమేశ్ తో కేటీఆర్ చర్చకు సిద్ధంగా ఉండాలి

బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు నిజమేనని, సిరిసిల్ల టికెట్ రావడానికి సీఎం రమేశ్ కేటీఆర్‌కు ఆర్థికంగా సాయం చేశారని, దాని వల్లే కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని బండి సంజయ్ అన్నారు. సీఎం రమేశ్ తో చర్చకు సిద్ధంగా ఉండాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కరీంనగర్‌లో చర్చకు వేదిక తానే ఏర్పాటు చేస్తానని, మధ్యవర్తిత్వం కూడా వహిస్తానని చెప్పారు. కేటీఆర్ వాడిన భాషను తీవ్రంగా తప్పుబట్టిన బండి సంజయ్, కేటీఆర్ భాషను మార్చుకోవాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్‌ను "తండ్రి, కొడుకు, అల్లుడు" పార్టీగా అభివర్ణించిన బండి సంజయ్, బీఆర్ఎస్ అవినీతిలో కూరుకుపోయిందని, బీజేపీలో విలీనం అయ్యే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూములు, ఓ రోడ్ కాంట్రాక్టు విషయంలో కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేయగా... సీఎం రమేశ్ అంతకు రెట్టింపు స్థాయిలో స్పందించడం తెలిసిందే. ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇవ్వకపోతే, కేటీఆర్ తన వద్దకు వచ్చి వాపోయాడని సీఎం రమేశ్ వెల్లడించారు. దాంతో తాను జోక్యం చేసుకుని కేటీఆర్ కు టికెట్ ఇప్పించానని సీఎం రమేశ్ సంచలన ఆరోపణలు చేశారు. ఇది నిజం కాదని కేటీఆర్ చెప్పగలరా? అని సవాల్ విసిరారు.

## చెన్నారం సబ్ స్టేషన్‌లో ప్రతి రోజు పవర్ కట్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 27 (నిజం చెపుతాం) చెన్నారం గ్రామంలో ఉన్న సబ్ స్టేషన్ లో ప్రతి రోజు పవర్ కట్ లతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రైతులు వరినాట్లు వేస్తున్న సమయంలో ఇలా ప్రతిరోజు పవర్ కట్ లు ఉండడం వెనక అధికారుల నిర్లక్ష్యం ఉందని తెలుస్తుంది. కనీసం గ్రామంలో సబ్ స్టేషన్ ఉండి కూడా గ్రామానికి సపరేట్ ఏపీ సుచ్ ఏర్పాటు చేయలేని అధికారులు (ఏ ఈ, ఎల్ ఐ లైన్ మెన్ ) ఉండి లాభం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు.గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఒక్కరోజు కూడా పవర్ కట్ కాలేదు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రోజు మరియు ప్రతి గంట గంటకు పవర్ కట్ అయితుంది అంటేనే ప్రజలకు అర్థం అయితుంది. రాత్రిళ్ళు పవర్ లేక దోమలు, పాములతో గడపాల్సి వస్తుంది.ఇప్పుడు ఈ సమస్య ఇలాగే కొనసాగితే బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున భారీ ఎత్తున రైతులు



మరియు గ్రామ ప్రజలతో ధర్నా నిర్వహిస్తాం అని అధికారులను హెచ్చరిస్తున్నాం. దయచేసి ఏ ఈ శ్రీశైలం గ్రామానికి వచ్చి గ్రామానికి సపరేట్ ఏపీ సుచ్ ఏర్పాటు చేయాలి అలాగే మళ్ళీ ఈ సమస్య రాకుండా పరిష్కరించాలని కోరుతున్నాం. మీరు పరిష్కారం చూపని యెడల ఈ గ్రామ సమస్య కాస్త జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాడానికి కూడా మేము వెనక్కి తగ్గాం అని హెచ్చరిస్తున్నాం.సబ్ స్టేషన్ కనీస మౌలిక వసతులు లేక చెత్త చేదారంతో నిండి పడుపడ్డ విధంగా తయారు అయింది.

## బీహార్‌లో వ్యక్తి హత్య కేసులో ట్విస్ట్..

బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఓ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ముఫాసిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లగునియా రఘుకాంత్ గ్రామంలో 30 ఏళ్ల సోను కుమార్ తన ఇంట్లో రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్నాడు. అతడి భార్య స్మితా ఝానే ఈ హత్య చేసిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. శనివారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప అధికారి**

పాలేరు, జూలై 27 ( నిజం చెపుతాం న్యూస్ )జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉప అధికారి ( డి వై డి ఎం హెచ్ ఓ ) మరియు జిల్లా వ్యాక్సిన్ పరిపాలన అధికారి ( డి ఐ ఓ) అయినా డాక్టర్ చందు నాయక్ఆదివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

పీహెచ్ సి నందు జరుగుతున్నా సేవలు, వాక్సిన్, ల్యాబ్, ఫార్మసీ నందు రికార్డ్స్ ని తనిఖీచేశారు.రాబోయే సీజనల్ వ్యాధులు గురించి వైద్య సిబ్బంది కి సమావేశం నిర్వాంచారు.అందరూ హెడ్ క్వార్టర్స్ లలో ఉంటూ మయపాలనాపాటించాలన్నారు.ఈ క్రింది అంశాలను అందరూ ఫాలో అవ్వాలని ఆదేశించనైనది. ప్రతి రోజూ గృహ సందర్శన చేయాలని, గుర్తించిన ప్రతీ జ్వరం కేసులకు డెంగ్యూ ఆర్డిటి కిట్ పరీక్ష నిర్వహించాలని, పాజిటివ్ వస్తే వెంటనే పీహెచ్ కిపంపాలి.ప్రతీ జ్వరం కేసులను పూర్తీ తగ్గే వరకు 3నుండి 4రోజుల వరకూ ఫాలో అప్స్ చేయాలి. ప్రతీ జ్వరం కేసు కి ఆశా లెవెల్ లోనే డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారుప్రతీ రోజు డ్రై డే యాక్టివిటీస్ చేయాలని, పంచాయతీ వారితో సమన్వయంచేసుకోవాలని. ఏదైనా గ్రామంలో 4,5 జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలి.



సూపర్వైజర్స్ క్షేత్ర స్థాయిలో ప్రతీ రోజూ యాక్టివిటీస్ క్లోజ్ మానిటరింగ్ చేయాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత,కాచి చల్లార్చిన నీరు త్రాగాలని ప్రజలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమంలో. వైద్యాధికారి అరుణాదేవి సి యాచ్ ఓ మధుసూదనరావు,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు,సూపరవైజర్ లత,స్టాఫ్ నర్స్ నాగరాజకుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి, వెంకటరెడ్డి, హెచ్ ఈ ఓ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి కృష్ణమూర్తి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద.....**

తల్లాడ జూలై 27 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రధమ వర్ధంతిలు పాల్గొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమై దయానంద్ జక్కంపూడి కృష్ణమూర్తి నాకెంతో ఆత్మీయ అనుబంధం ఉన్న వ్యక్తి కృష్ణమూర్తి గోదావరి జలాల రైతన్న పాదాలు తడిచాయంటే ఈ జన్మకు ఇంకేం కావాలి మంత్రి తుమ్మల ఘనంగా జక్కంపూడి కృష్ణమూర్తి ప్రేమలత ప్రథమ వర్ధంతి అదే విధంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టారాగుమై దయానంద్ మరియు బిల్లుపాడు గ్రామంలో నూతనంగా అంగన్వాడి భవనాన్ని శంకుస్థాపన చేసినటువంటి సత్తుపల్లి శాసనసభ్యులు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి ఫ్రీ బస్సు ఉచిత కరెంటు సన్న బియ్యం రేషన్ కార్డులు రైతుబంధు తదితర కార్యక్రమాలు ఈ ప్రభుత్వంలో




అనుకున్న టయానికి అందుతున్నాయని తెలియజేయడం జరిగింది. అందుచేత రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ముందుకు సాగే విధంగా మనందరం తప్పకుండా కృషి చేద్దామని చెప్పడం జరిగినది

# ముదిగొండలో మల్లు నందినమ్మ పర్యటన

**- పలు ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన...**

పాలేరు, జూలై 27 ( నిజం చెపుతాం న్యూస్)మండల కేంద్రమైన ముదిగొండతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినమ్మ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు ఇందిరమ్మ ఇండ్లకు, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నందినమ్మతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు ఉన్నారు.



# వంతెన నిర్మాణం కోసం 4కోట్ల 32 లక్షలు నిధులు మంజూరి చేసిన పొంగులేటి

**- ఐదు గ్రామాల ప్రజలు మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు తెలియజేసినారు**

పాలేరు, జూలై 27 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి మండలం బుద్దారం మరియు రాయిగూడెం గ్రామాల మధ్యనున్న వాగు పై ఉన్న వంతెన గత సంవత్సరం వరదలో కొట్టుకొని పోయినది. వంతెన లేకపోవటం వలన బుద్దారం, రాయిగూడెం, కొంగర, కట్టు కచార%శీ%, అప్పలనరసింహపురం గ్రామస్తులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా మంత్రి వంతెన నిర్మాణం కోసం 4 కోట్ల 32 లక్షలు రూపాయలు మంజూరి చేయించినారు. వంతెన మంజూరి కావటం వలన ఆ ఐదు గ్రామాల ప్రజలు తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మరియు మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిజేసినారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయం వద్ద



నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ ఏఎంసి చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవిందారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్లకొంట నాగేశ్వరావు, నంబూరి రామారావు, లక్ష్మినారాయణ సారధి, సురేపల్లి ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అత్యవసర సమావేశం నిర్వహించిన, ఎంపీడీవో, ఎంపీవో,

పాలేరు, జూలై 27 ( నిజం చెపుతాం న్యూస్ ) శనివారం ముదిగొండ మండల వైద్యాధికారీ మరియు ఎంపీడీఓ, ఎంపీవో అధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పై వైద్య సిబ్బంది కి, పంచాయతీ కార్యదర్శిలకు మరియు ఆశా కార్యకర్తలకు అత్యవసర సమావేశం నిర్వహించి, ఈ క్రింది అంశాలను అందరూ ఫాలో అవ్వాలని ఆదేశించనైనది. అందరూ తమ హెడ్ క్వార్టర్ లో ఉంటూ సమయ పాలన పాటించాలని, ప్రతి రోజూ గృహ సందర్శన చేయాలని, గుర్తించిన ప్రతీ జ్వరం కేసులకు డెంగ్యూ ఆర్ డి డి కిట్ పరీక్ష నిర్వహించాలని, పాజిటివ్ వస్తే వెంటనే పీ హెచ్ సి కి పంపాలి. ప్రతీ జ్వరం కేసులను పూర్తీ తగ్గే వరకు 3 నుండి, 4 రోజుల వరకూ ఫాలో అప్స్ చేయాలి. ప్రతీ జ్వరం కేసు కి ఆశా లెవెల్ లోనే డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు నిర్వహించాలనిఆదేశించారు . ప్రతీ రోజు డ్రై డే యాక్టివిటీస్ చేయాలని, పంచాయతీ వారితోసమన్వయం చేసుకోవాలని ఏదైనా గ్రామంలో 4,5 జ్వరం కేసులు నమోదు అయితే అక్కడ వైద్య శిబిరం నిర్వహించాలి. సూపర్వైజర్స్ క్షేత్ర స్థాయిలో ప్రతీ రోజూ యాక్టివిటీస్ క్లోజ్ మానిటరింగ్ చయాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, కాచి చల్లార్చిన నీరు





త్రాగాలని ప్రజలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అరుణాదేవి, ఇంచార్జి ఎంపీడీఓ భాస్కర్ రావు, ఎంపీ ఓ వాల్మీకి, ఏ ఈ మిషన్ బాగిరధ విజయ్ రాజ్,సియాచ్ ఓ మధుసూదనరావు సూపరవైజర్ లత,పద్మావతి,పి హెచ్ న్ రాణి, ఏ యన్ మ్ లు కృష్ణమణి, రత్నకుమారి, అరుణకుమారి, పద్మావతి వసంత, హేమలత యమ్ యల్ హెచ్ పి లు ప్రవీణ్, దేవేందర్ కార్యదర్శి లు, ఆశా కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రెండు లక్షలు సహాయం

**- ఆదర్శ గ్రామమైనా మేడేపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు ఆదర్శం**
**- ఇందిరమ్మ ఇండ్లకు అండగా సామినేని రమేష్**
**- జిల్లా వ్యాప్తంగా ఆదరణ పొందుతున్న అదర్శగ్రామం మేడేపల్లి.**

పాలేరు, జూలై 27 ( నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ పొందుతుంది. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తూ నేడు ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తున్నారు. అందులో భాగంగానే ముదగొండ మండల పరిధిలో మేడేపల్లి గ్రామంలోని 24 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా అందరూ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇండ్ల నిర్మాణానికి పెట్టుబడికి ఇబ్బందులు ఎదుర్కుంటున్న లబ్ధిదారులకు మాజీ సర్పంచ్, రైతు పొదుపు సహకార సంఘం చైర్మన్ సామినేని రమేష్ మానవతా దృక్పథంతో ప్రతి లబ్ధిదారునికి ఎటువంటి వడ్డీ లేకుండా రెండు లక్షలు రూపాయలను అందిస్తున్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యే వరకు తానే స్వయంగా అ వడ్డీని చెల్లిస్తానని మాట ఇచ్చారు. మేడేపల్లి గ్రామంలో ఇండ్ల కేటాయించిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, ఇందిరమ్మ కమిటీకి, ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా సహరించిన మేడేపల్లి సామినేని రమేష్ ప్రతి



ఒక్కరు ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పొంది, నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సామినేని రమేష్ తెలిపారు. మేడేపల్లి గ్రామంలో అందరం కలిసి గ్రామ అభివృద్ధికై పట్టుదలతో కృషి చేయడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక బహుమతుల పొంది నేషనల్ స్థాయిలోనే ఆదర్శ గ్రామంగా నిలిచిందన్నారు. ఇది ఒక్కరిది కాదని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారం, కృషి వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ గ్రామమైన మేడేపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అతి త్వరగా పూర్తి చేసి మండలంలోని మరొకసారి మేడేపల్లి గ్రామం పేరు నిలవనుంది.

# ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి

జూలై 27 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంలో వెంగన్నపాలెం గ్రామపంచాయతీకి చెందిన మాడుగుల నాగరాజు-రాధా ప్రియాంక దంపతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి వెంగనపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,నున్న రంగారావు ఈ సందర్భంగావారి కుటుంబ సభ్యులు నాయకులకు శాలువాతో ఘనంగా,సన్మానం చేసి స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో కడియాల సత్యనారాయణ,వల్లోజి



రమేష్,మాడుగుల నరసింహారావు,కడియాల శీను,మాడుగుల నరేష్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో 50 బాదం మొక్కలు నాటిన డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్

భద్రాచలం జులై 27(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండలంపురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో స్థానిక ఎంపీటీసీ స్థానిక సర్పంచ్ ల సహకారంతో పురుషోత్తపట్నం లోని గ్రామస్తులు కలుపుకొని సెయింట్ ఆన్స్ స్కూల్ జంక్షన్ వద్ద నుంచి పురుషోత్తపట్నం వెళ్లే దారిలో ఎడమవైపున 50 బాదం మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన సకాలంలో వర్షాలు పడతాయి, మొక్కలు కార్బన్ డయాక్సైడ్ తీసుకొని తిరిగి ప్రాణవాయువుని ఇస్తాయి మనకి, అంతేకాకుండా పక్షులకు మరియు ఉడతలకు ఆహారముగా బాదం కాయలు మీద వుండే తొక్కు, మరియు మందు వేసవిలో కూడా మనకి ఆహ్లాదమైన చల్లని వాతావరణాన్ని కలగజేస్తాయి అని తెలిపారు.ఎక్కువ కాలం బ్రతికి మరియు తక్కువ నీటి వసతులలో బ్రతుకుతుంది కాబట్టీ ఈ మొక్కలు నాటడం ఎంపిక చేసుకున్నాను అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రవ్వ సుబ్బయ్య , మహంతి వెంకట కృష్ణాజి, డివి శంకర్రావు, వాసవి ఐ కేర్ రవితేజ, సునీల్, శ్యామ్, భోగాల వీరారెడ్డి, సారెడ్డి పెద్ద శ్రీనివాసరెడ్డి, బారెడ్డి లక్ష్మారెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిన్న శ్రీనివాస్ రెడ్డి, చుంచు వెంకటేశ్వరరావు, పుట్టి అప్పారావు, వలవల నాగేంద్ర, కొండపల్లి నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం

పాలేరు, జూలై 27 ( నిజం చెపుతాం న్యూస్)27-07-2025 ఆదివారం నతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు యడవల్లి గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది.%ఎ% దొంతగాని వెంకన్న పుల్లయ్యకి.12000/-రూ.లు,పరికపల్లి రామయ్య కి 27,500/-రూ.లు,పరిక పల్లి వెంకట్ నారాయణ కి 60,000/-రూ.లు,పరికపల్లి శ్రీపూజితకి29,000/-రూ.లుచెరుకుపల్లి వెంకన్న కి 27500/-రూ.లు,వల్లాల వెంకటరాజ కి 24000/-రూ.లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగాని కాశయ్య , మధిర నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, ముదిగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు , ముదిగొండ మండల యూత్ అధ్యక్షులు దొంతగని నాగరాజు ,ఎడవెల్లి గ్రామం మాజీ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు , కందిమల్ల రామయ్య , పాదర్తి రాంప్రసాద్ , బాల సైదులు, గుంజులూరి పీరయ్య , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖ , మంత్రి మల్లు భట్టి విక్రమార్క కికృతజ్ఞతలు తెలియడం జరిగింది.

# రామయ్య సేవలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ తిరుపతి

భద్రాచలం జులై 27 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి దర్శించు కున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభ వద్ద నమస్కరించుకుని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాయాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ఆయనకు లక్ష్మీకాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ వేద పండితులు లింగాల ప్రసాద్ శర్మ, జిసిసి మేనేజర్ జయరాజు, మానవహక్కుల పరిరక్షణ



సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్, తెల్లం నరేష్, పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 212 సి.ఆర్.పి.ఎఫ్ [illegible]లియన్ కార్యాలయంలో [illegible]7వ వార్షికోత్సవ వేడుకలు

భద్రాచలం జులై 27(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ఆంధ్ర సరిహద్దుల్లోఉన్నటువంటి[illegible]టపక మండలంలోని[illegible].ఆర్.పి.ఎఫ్[illegible]212 బెటాలియన్ ప్రాంగణంలో[illegible]7వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం ప్రారంభంలో, బెటాలియన్ అధికారులు[illegible]సైనికులుఅమరవీరులకునివాళులర్పించారుఆ తర్వాత కమాండెంట్ క్వార్టర్ గార్డ్‌లో సెల్యూట్ స్వీకరించి, వివిధ రంగాలలో సిఆర్పిఎఫ్ సాధించిన విజయాల గురించి, మార్చి 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం అంతం గురించి చెప్పి, హాజరైన సైనికులకు స్వీట్లు పంపిణీ చేశారు. దీని తర్వాత, క్రీడలు[illegible]సాంస్కృతిక [illegible] నిర్వహించారు.దీనితోపాటు,కిష్టారాం[illegible]బ్బామార్కలలో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది, దీనిలో ప్రస్తుత అధికారులు, సబార్డినేట్ అధికారులు జవాన్లతో పాటు, స్థానిక గ్రామస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ చొరవను స్థానిక ప్రజలు ఎంతో అభినందించారు.ఈ సందర్భంగా, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ వాస్తవ, డాక్టర్ సుమిత్ సెహగల్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్, డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మ మరియు అన్ని అధీన అధికారులు సైనికులు సమావేశమయ్యారు.






# ప్రైవేట్ స్కూల్ నూతన కమిటీ ఎన్నిక

## - విద్యా సంస్థల అభివృద్ధి కి క్రుషి చేస్తాం - త్రిమూర్తులు



శేరిలింగంపల్లి, జులై 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ప్రైవేట్ విద్యా సంస్థల అభివృద్ధి కి క్రుషి చేస్తామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొన్నాడ త్రిమూర్తులు అన్నారు. శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆల్విన్ కాలనీలోని వి.ఆర్ అశోకా గ్రాండ్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు: అధ్యక్షులు గా పవన్ కుమార్, జనరల్ సెక్రటరీ గా లయన్ త్రిమూర్తులు పొన్నాడ, ఖజానాదారులు గా శ్రీనివాస్ రెడ్డి లు ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మండలంలోని ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధి కోసం సమిష్టిగా పని చేస్తామని, విద్యా ప్రమాణాల పెంపు, నిబంధనలలో మార్గనిర్దేశం మరియు సంస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అనేకమంది స్కూల్ కరస్పాండెంట్లు మరియు అతిథులు హాజరై, సంఘం అభివృద్ధిలో కీలకమైన కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారనీ కమిటీ సభ్యులు తెలిపారు.

# భగత్ సింగ్ విగ్రహ వార్త కు స్పందించిన కాంగ్రెస్ నాయకుడు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్

## - పూర్తి మరమ్మత్తులు చేయిస్తానని హామీ

షాద్ నగర్ జులై 27 (నిజం చెపుతాం ):నల్లమోని శంకరయ్య రోడ్డులో గల భగత్ సింగ్ విగ్రహం శిథిలావస్థకు చేరుకున్న విషయము వాట్సప్ గ్రూపులలో పెట్టిన స్వాతంత్ర సమరయోధుల పట్ల మన అంకితభావం ఇదేనా? అనే వార్తకు కాంగ్రెస్ నాయకుడు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ స్పందించారు. ఈ సందర్భంగా వారి మాతృమూర్తి ఇంతకుముందు అదే వార్డ్ కు కౌన్సిలర్ గా పని చేశారంటూ, భగత్ సింగ్ విగ్రహానికి పూర్తి మరమ్మత్తులు చేయించి పునర్ వైభవాన్ని తీసుకొని వస్తానని తెలిపారు. వార్తకు స్పందించినందుకు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తుంది.





# కొండాపూర్ లో రేవ్ పార్టీ.. 11 మంది అరెస్ట్.

శేరిలింగంపల్లి,జులై 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాదులోని కొండాపూర్ రేవ్ పార్టీలో పాల్గొన్న 11 మందిని పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. ఎస్ వి నిలయం లో విజయవాడకు చెందిన వాసు, శివం రాయుడు, తదితరులు డబ్బున్న వారిని వీకెండ్ లో తీసుకొచ్చి, పార్టీ అనంతరం ఇళ్లకు పంపిస్తున్నట్టు గుర్తించారు. వారి నుంచి 2.080 కేజీల గంజాయి,50 ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యూజిక్ మషరూమ్ను 1.91 గ్రాముల డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు ముగ్గురు పరారీలో ఉన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజెపి జెండా ఎగర వేయాలి

తుర్కపల్లి, జూలై 27(నిజం చెపుతాం) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగర వెయ్యాలని బీజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల కార్యాశాల కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరిస్తూ మండలంలో 10 ఎంపీటీసీ స్థానాల్లో ఎనిమిది, ఒక జడ్పిటిసి బిజెపి పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, జెడ్పిటిసి మండల కన్వీనర్ కొక్కొండ లక్ష్మీనారాయణ ,రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి నరేంద్రనాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, జిల్లా కౌన్సిల్ నెంబర్ చాంద్ పాషా, నాయకులు జక్కుల వెంకటేశం ,శంకర్ నాయక్, భీమరి కుమార్, ఏడుముల ఆంజనేయులు, కందుకూరి చల్మయ్య, చిలుకూరి రమేష్, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, బోరెడ్డి



పురుషోత్తంరెడ్డి, డొంకేన రాజు గౌడ్, గోనే కృష్ణ, మోత్కుపల్లి భిక్షపతి , చిలుకూరి రమేష్ , పెండెం నరసింహులు, ఆకుల భాస్కర్, మహేష్, గాదె కృష్ణ, బత్తుల అనిల్ కుమార్, లాలూ నాయక్, కందుకూరి వేణు, మలోత్ సురేష్ నాయక్, ఇస్లావత్ వెంకటేష్ పాల్గొన్నారు.

# పుల్లూరి శ్రీను నర్సంపేట ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నిక

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూలై 27(నిజం న్యూస్) నర్సంపేట ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. గౌరవ అధ్యక్షుడిగా ప్రముఖ జర్నలిస్ట్ పుల్లూరి శ్రీను గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా సదానందం, ఉపాధ్యక్షులుగా ఎండి ఇబ్రహీం, కార్యదర్శిగా ఆకారపు మోహన్, కోశాధికారిగా వీరాచారి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “మీడియా వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై కృషి చేస్తాం. జర్నలిస్టుల హక్కులు, భద్రత, వేతనాలు, గుర్తింపు వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించేట్లు పోరాటం కొనసాగిస్తాం” అని తెలియజేశారు.ఈ ఎన్నికల సందర్భంగా సంఘంలో ఉ



త్సాహం నెలకొంది. సభ్యులంతా నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు అని వారు అన్నారు.ా

# అబ్దుల్ కలాంకు నివాళి...

జడ్చర్ల జులై 27, (నిజం చెపుతాం) మాజీ భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతిని సందర్భంగా జడ్చర్లలో ఎం ఆర్ సి వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర పకీర్ల సంక్షేమ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఫకీర్ జాంగిర్ భాష. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అబ్దుల్ కలాం భారత దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేశారని వాళ్ళు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సీనియర్ నాయకులు రాములు నాయక్ రాజు నాయక్, పద్మశాలి సంఘం రాఘవేందర్ ఆరెకటిక సంఘం చౌదరి, యాదవ సంఘం అధ్యక్షులుకేతిరెడ్డిపల్లి యాదవ్ రజక సంఘం అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరిన బానోత్ వీర బద్రు వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 27(నిజం న్యూస్) దుగ్గొండి మండలం రాజ్యా తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ బానోత్ వీర బద్రు బీజేపీలో చేరారు. జిల్లా ఎస్ టి మోర్చా నాయకులు బానోత్ రమేష్ గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో, వరంగల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు ఆశతో చూస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు పరితపించాలన్నారు.చేరిక కార్యక్రమంలో పలువురు



బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీ.పీ.ఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి

ఏటూరునాగారం(ములుగు) జులై27 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గ్రామ పాలన అధికారులు (జీపీఓ), లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి. ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. అభ్యర్థుల హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 27 మంది అభ్యర్థులకు గాను, 26 మంది హాజరయ్యారని, 01 మంది గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన థియరీ పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హారయ్యారని, 09 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. లైసెన్స్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ లో జరిగే ప్లాటింగ్ పరీక్షకు పరీక్షకు 80 మంది అభ్యర్థులకు గాను 71 మంది హాజరయ్యారని, 09 మంది గైర్హాజరు అయినట్లు వివరించారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ ఎలాంటి కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించిన అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ. రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఖని:నుండి అన్నవరం తీర్ధ యాత్రకు పయనం.. బస్సును ప్రారంభించిన,డిపో మేనేజర్



రామగుండం జూలై 27, (నిజం న్యూస్ గోదావరిఖని ఆర్టీసీ డిపో నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నవరం, సింహాచలం,భీమేశ్వరం, విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనానికి ఆదివారం రోజున సాయంత్రం మూడున్నర గంటలకు ప్రత్యేక లగ్జరీ బస్సు ద్వారా..యాత్రికులు, బయలుదేరారు.ఈ ప్రత్యేక బస్సుకు “ఖని” ఆర్టీసి డిపో మేనేజర్ నాగభూషణం జండా ఊపి ప్రారంభించారు.డిఎం మాట్లాడుతూ..ఆర్టీసీ బస్సులో ప్రయాణం సంక్షితం,ప్రయాణికులు కోరుకున్న విధంగా.. తీర్థయాత్రలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయబడును.ఈ అవకాశాలను సదా.. సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.ం

# ములుగు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మణ్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొట్ల కార్తీక్



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 27(నిజం చెపుతాం) ములుగు జిల్లా ఏటూరునాగారం లో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ని తమ నివాసంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు బొట్ల కార్తీక్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగిరేయ్యాడానికి అందరం ఐక్యంగా పని చేయాలి అని అన్నారు యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు అనంతరం ఫోన్ ద్వారా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఐపీఎస్ అధికారి డా" ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తో లక్ష్మణ్ బాబు తో ములుగు జిల్లాలో ప్రస్తుత రాజకీయాల గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్గొన్నారు

# సమస్యలను అడిగి తెలుసుకున్న,కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్



రామగుండం జూలై 27, (నిజం న్యూస్) రామగుండం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు,14 వ డివిజన్ కొత్త 22 వ డివిజన్ చైతన్యపురి కాలనీ లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,కాలనీ మొత్తం కలియతిరిగి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.అత్యధికంగా మురికి కాలువల సమస్య వారి దృష్టికి రావడం జరిగింది. వాటిని త్వరలోనే,పూర్తి చేయించగలనని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో..పాల్గొన్న కోదండ రామాలయం చైర్మన్,కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్,14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్ కందుల సతీష్,చైతన్యపురి కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నూరి తిరుపతి, కన్నూరి సాయి, పాల్గున్నారు.

# భారతరత్న, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే



బాపట్ల( నిజం చెపుతాం) భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని త్రవ్వకాల్లో వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అంటూ భారత యువతను తట్టి లేపిన మహా పురుషుడుఅబ్దుల్ కలాం గారు అని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశ ప్రతిష్టతను ఇనుమడింపజేసి భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసిన ఆధునిక క్షిపణి పితామహుడు, అపర మేధావి, నిగర్వి, నిరాడంబరుడు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ ఆ మహోన్నత మానవతావాది సేవలను స్మరించుకుందాం అని అన్నారు.భారతజాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అబ్దుల్ కలాం గారు. 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరుగడించారు. శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. తనదైన వ్యక్తిత్వం, ప్రసంగాలతో లక్షలాది మందిలో స్ఫూర్తి నింపారు. వారి ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషిచేద్దాం.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, పటాన్ రాజేష్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం



కాకినాడ, జూలై 27 (నిజం ప్రతినిధి): మన దేశానికి 11వ రాష్ట్రపతిగా సేవలు అందించిన ఏపీజే అబ్దుల్ కలాం క్షిపణీ పితామహుడుగా పేరుగాంచారని మాజీ సైనికోద్యోగి ఎస్. శ్రీ నగేష్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్రాన్ అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించారని అన్నారు. ఎప్పుడూ ప్రజల వ్యక్తిగా మెలగుతూ' ప్రజల రాష్ట్రపతి'గా మన్ననలు పొందారని అన్నారు. పద్మ భూషణ్, పద్మ విభూషణ్, ప్రతిష్టాత్మకమైన భారతరత్న పురస్కారాన్ని అందుకున్నారని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం తపాలా బిళ్ళను విడుదల చేసిందని అన్నారు. 2015 జూలై 27న షిల్లాంగలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మరణించారని శ్రీ నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, అడబాల రత్న ప్రసాద్, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేగింది. అయితే, విస్తృత తనిఖీల అనంతరం ఇది తప్పుడు బెదిరింపు అని తేలింది. ముఖ్యమంత్రి నివాసంపై దాడికి బెదిరించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి చెన్నైలోని అల్వార్‌పేటలో ఉన్న ముఖ్యమంత్రి స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు తెలిపాడు. ఈ సమాచారం అందిన

# మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో రేపే జాబ్ మేళా






ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 27..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యా సంస్థల ఆవరణలో ఈనెల 29వ తేదీన (మంగళవారం) ఉదయం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షణలో వికాస ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 757 పోస్టులను ఈ జాబ్ మేళాలో భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొంటారని పేర్కొన్నారు. 35 సంవత్సరాల వయసు లోపుగల టెన్త్,ఇంటర్,డిగ్రీ,డిప్లమా, బీటెక్ పీజి అర్హత గల అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8897561541,9989805554 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఆసక్తి అర్హత గల యువత ఈ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, మంత్రి గొట్టిపాటి రవికుమార్



బాపట్ల (నిజం చెపుతాం) అద్దంకి నియోజకవర్గం జె.పంగలురు మండలం, చందలూరు గ్రామంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తో కలిసి ఎన్టీఆర్ గారి విగ్రహ ఆవిష్కరణ చేసి అనంతరం దివ్యంగులకు త్రి చక్ర వాహనాల పంపిణి మరియు చందలూరు గ్రామం స్కూల్ లో డైనింగ్ హాల్ కి భూమి పూజ చేసి సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం లో పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు,ప్రజలు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలి

**- షేక్ నాగుల్ మీరా.**



హుజూర్ నగర్ జులై 27 నిజం చెపుతాం న్యూస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం సభ్యులు అనుబత్తుల సీతారాములు శుక్రవారం బైక్ ప్రమాదంలో గాయాలపాలయ్యారు, ఇది తెలిసిన ఆ సంఘం సభ్యులు సీతారాములు ఇంటి వద్ద తనను పరామర్శించి 15 రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐటియు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ నాగుల మీరా మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన నిర్మాణ రంగాన్ని ఎంచుకొని జీవిస్తున్న తనకు ఇలాంటి ప్రమాదం జరగటం బాధాకరమైన విషయమని, ఎంతోమంది కార్మికులు గాయాలపాలై ఇంటికి పరిమితమవుతున్న ప్రభుత్వం ఎటువంటి సాయ సహకారాలు అందించలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలలో గాయపడిన కార్మికులకు కుటుంబ పోషణ కొరకు వెల్ఫేర్ బోర్డు నిధుల నుండి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి అమరబోయిన నాగేంద్రబాబు కొత్తపల్లి శ్రీను అనబత్తుల శ్రీను ఉపేందర్ సైదులు బాబా జలాల్ జానీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాన పహాడ్ రోడ్ లో ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేస్తున్న ఎస్సై రవీంద్ర కుమార్



నేరేడుచర్ల, జులై 27(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణం లో ఆదివారంజానపహాడ్ రోడ్డు లో తోపుడు బండ్లు, ఆటో లు వారికి నేరేడుచర్ల ఎస్సై రవి హెచ్చరించడం జరిగింది వీరు రోడ్ ఎక్కువ భాగం మధ్యలోనికి వచ్చి ట్రాఫిక్ కూ అంతరాయం కల్గిస్తున్నారు వీరందరికి అవగాహనా కల్గించి వీరు వినని యెడల అధికామొత్తం లో చాలానా విధించడం, కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతుంది కావున వ్యాపారం చేసే షాపుల యాజమానులు సహకరించవలసిందిగా కోరుతూ ప్రతి వక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్ ప్రమాదాలు నివారణకు భాగస్వాయులు కావాలనీ ఎస్సై రవీంద్ర కుమార్ తెలిపారు.

# రామచంద్ర యాదవ్ పర్యటనీ అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం-బీసివై నేత బర్ల



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో... జూలై 27..నిజం చెపుతాం న్యూస్.. భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ నెల్లూరు జిల్లా పర్యటనను స్థానిక పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని రామచంద్రపురం బీసీవై ఇంచార్జ్ బి.శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం రామచంద్రపురంలో విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.గత ప్రభుత్వం కూడా ఇదే విధంగా వ్యవహరించి ప్రతిపక్ష హోదా కోల్పోయింది అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తీరు మారాలన్నారు. స్థానిక ఉద్యమాలను అడ్డుకుంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారికి బోనమెత్తిన ఆడపడుచులు

బోనకల్,జూలై 27,నిజం చెపుతాం: మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటల శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి బోనాల పండుగ, శ్రావణ మాసంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఇది శక్తి దేవత అయిన ఎల్లమ్మ తల్లికి అంకితం చేయబడింది. ఈ పండుగ సందర్భంగా, గ్రామంలో మహిళలు బోనాలతో కుండలలో నైవేద్యాలు సమర్పించి, అమ్మవారిని పూజిచారు . నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ.బోనమెత్తిన ఆడపడుచులకు ధన్యవాదాలు తెలియపరిచారు ,ఈ కార్యకామంలో గోవిందాపురం, లక్ష్మీపురం, గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వకరించి అమ్మవారి కృపకు పాత్రులై తిరిగి వెళ్లారు .



# టి ఆర్ వి ఎస్ జిల్లా అధ్యక్షులు రాంబాబు తండ్రి దశదినకర్మలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**- టి ఆర్ వి ఎస్.రజక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి పైల ఆశయ ఎదునూరి మదర్**
**- తెలంగాణ జిల్లా రిపోర్టర్ వీర రాఘవులు, టి ఆర్ ఎస్ వి జిల్లా కార్యదర్శి చిటికెన ముసలయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమలాపురం గ్రామంలోని రజక వృత్తిదాల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు తండ్రి ముదిగొండ రాఘవులు దశదినకర్మలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మరియు రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ అధ్యక్షులు ఎదునూరు మదర్ తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ వీర రాఘవులు పాల్గొని మాట్లాడుతూ ఇటీవల రాంబాబు తండ్రి రాఘవులు మరణించడం అనేది చాలా బాధాకరమని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి అన్నివేళలా మేము తోడుంటామని భరోసా ఇస్తూ రాంబాబుని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ దొడ్డ రవి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ




సభ్యులు మిర్యాల గోపాల్,భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నారం వెంకటేశ్వర్లు, పంతంగి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ నాగేశ్వరరావు, నంద్యాల,వెంకటేశ్వర్లు, యాదగిరి కంచర్ల శ్రీను శివకుమారి ,బిక్షం,రామ, తులసి, హుస్సేన్, రాజు నరేష్,సతీష్, మంగ,సైదులు కుమారి, భద్రాచలం రామకృష్ణ,,వెంకన్న రాంబాబు, శ్రీను,జూలూరుపాడు రమేష్,నరసింహారావు, శ్రావణి విజయ, ఏకయ్య, కుమారి జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మందనపల్లిలో కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు జూలై 27 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని మందనపల్లి గ్రామంలో ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మరియు కో–కన్వీనర్ ఓరుగంటి గోపాల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి ఆలేరు మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్, కో–కన్వీనర్ జీవిలికపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వీరి సమక్షంలో జీవిలికపల్లి విష్ణు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా,విజ్జగిరి హర్షవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగదారి సుధీర్ కుమార్ మాట్లాడుతూ కుమ్మరి సంఘం ఐక్యతతో ముందుకు సాగాలని,పూర్వీకులు సాగించిన సంప్రదాయ వృత్తులను కాపాడుతూ భవిష్యత్ తరాలకు పరిచయం



చేయాలని,సంఘ కార్యాచరణలు మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో విజ్జగిరి లక్ష్మీనారాయణ,గంగదారి సత్తయ్య,గంగదారి పరమేష్ (పెద్ద),గంగదారి పరమేష్ (చిన్న),గంగదారి సాయి కిరణ్ తదితరులు పాల్గొని సంఘ ఐక్యతకు మద్దతు తెలిపారు.

# చౌటుప్పల్‌లో జరిగే సిపిఎం విస్తృత సమావేశంను జయప్రదం చేయాలని పిలుపు

ఆలేరు జూలై 27 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ పట్టణంలో జూలై 29న సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ.ఇక్బాల్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకత్వం పాల్గొని,పార్టీ కార్యక్రమాలపై చర్చించడంతోపాటు భవిష్యత్తు ఉద్యమాల కార్యాచరణపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి నుండి సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ



సహా ఇతర రాష్ట్ర నేతలు ఈ సమావేశానికి హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు.విలేకరులతో మాట్లాడిన ఇతర నాయకుల్లో మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు,తాళ్లపల్లి గణేష్,గనగాని మల్లేష్,బోప్పిడి యాదగిరి,చెన్న రాజేష్,కాసుల నరేష్,చెక్క పరుశరాములు,వడ్డేమాన్ విప్లవ్ తదితరులు ఉన్నారు.ా

# జిపిఓ, లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్ష కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 27 (నిజం చెపుతాం)జిపిఓ (గ్రామ పాలన అధికారులు), లైసెన్స్డ్ సర్వేయర్ల నియామక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తో కలిసి పట్టణంలోని చాణక్య హై స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష గదుల్లో జరుగుతున్న పర్యవేక్షణ, అభ్యర్థుల హాజరు, నిబంధనలు పాటింపు, ప్రశ్న పత్రాల పంపిణీ వంటి అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిపిఓ పరీక్షకు మొత్తం 55 మంది అభ్యర్థులు హాజరుకావలసి ఉండగా, 37 మంది మాత్రమే హాజరయ్యారని 18 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అలాగే లైసెన్స్డ్ సర్వేయర్ పరీక్షకు 110 మంది అభ్యర్థులు నమోదు



చేసుకోగా, 84 మంది హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీల్లో ఆర్డీవో రత్నకళ్యాణి, నోడల్ అధికారి ఆర్. సుదర్శన్, పర్యవేక్షకులు మోతీరాం, సూర్యారావు, రాజేశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి

ఆత్మకూర్(ఎం) జులై 27(నిజం చెపుతాం) సింగారం గ్రామానికి దేవరపల్లి శోభారెడ్డి అనారోగ్య కారణంతో మృతి చెందరూ ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జామ యాదయ్య, దేవరపల్లి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల మల్లేష్ గౌడ్, కొలను కృష్ణారెడ్డి వల్లాల రాములు, కొప్పుల ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, యాస రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సగర్లను బీసీడీ నుంచి బీసీ ఏలకు మార్చాలి





**- స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సీట్లు కేటాయించాలి**
**- జిల్లా సగర సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన మోడల తిరుపతయ్య సాగర్**
**- సగర కళ్యాణ నిర్మాణం చేసే బాధ్యత నాది ఎమ్మెల్యే మేగారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 27 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా సగర సంగం ప్రమాణస్వీకారంలో ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉ పాధ్యక్షులు జిల్లాల చిన్నారెడ్డి, పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ సాగరులను బీసీ డీ నుండి బీసీ ఏలకు మార్చేలా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్ ఎమ్మెల్యేలను కోరారు. మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సంఖ్యలో సర్పంచులు మరియు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసి సీట్లు కేటాయించాలని కోరారు.మొదటగా జిల్లా సగర సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన మోడల తిరుపతయ్య సాగర్ నీ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు ప్రధాన కార్యదర్శి కోశాధికారిని కూడా సన్మానించారు.ఈ సమావేశం ఉద్దేశించి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ బీసీ డీ నుంచి బీసీలకు మార్చే విధంగా ముఖ్యమంత్రితో చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. వనపర్తి నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన భగీరథ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరుల ప్రాతిపదికన సీట్లో కేటాయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మా నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు మరియు జెడ్పిటిసిలు మరియు మున్సిపల్ చైర్మన్ లకు అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా సగర సంగం అధ్యక్ష కార్యదర్శులను శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు...

# విద్యుత్ పనుల్లో అపశృతి- జూనియర్ లైన్మెన్‌కు తీవ్ర గాయాలు

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 27(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామంలో మంగళవారం దురదృష్టకర ఘటన జరిగింది. గ్రామంలోని కుందన పెళ్లి కార్యక్రమంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో, విద్యుత్ శాఖకు చెందిన జూనియర్ లైన్మెన్ లింగాల మహేష్ సమస్యను పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభంపైకి ఎక్కాడు.ఈ క్రమంలో అనూహ్యంగా కరెంట్ షాక్ తగిలి ఆయన కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో మహేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి అతన్ని వరంగల్‌లోని ఓ ప్రైవేట్



ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్‌కు తిరుపతిలో ఘన సన్మానం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 27(నిజం న్యూస్) నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌జీవో) ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్‌కు తిరుపతిలో ఘనంగా సన్మానం జరిగింది. ఎన్‌హెచ్‌ఆర్‌సి తిరుపతి జిల్లా చైర్మన్ మరియు శ్రీపతి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీపతి నర్సింహ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతి పట్టణంలోని జిల్లా కార్యాలయంలో శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ%ొ% "సమాజ సేవే నా ప్రధాన ధ్యేయం. న్యాయ పరిరక్షణ కోసం అందరితో కలసి పని చేయాలనే సంకల్పంతో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో చేరాను. అందించిన గౌరవానికి హృదయపూర్వక



ధన్యవాదాలు" అని తెలిపారు.సన్మాన కార్యక్రమంలో పలువురు సభ్యులు, సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

**- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 27 (నిజం చెపుతాం)నిరుద్యోగ యువత ప్రభుత్వ పరమైన ఉద్యోగ కల్పన పై దృష్టి సారి స్తూనే స్వయం ఉపాధి రంగంలో రాణించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వనపర్తి పట్టణం కొత్త బస్టాండ్ వెనకాల బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ ఏర్పాటు చేసుకున్న మేకప్ స్టూడియో, స్టోర్ రూంను ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# యూట్యూబర్ పై చర్యలు తీసుకోవాలి....

కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం నిజం బ్యూరో( రామరాజు) జులై 27 :- పెద్దాపురం పట్టణం గురించి తప్పుగా వీడియో విడుదల చేసిన యూట్యూబర్ తులసి చందు పై వెంటనే చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు ఆధ్వర్యంలో పెద్దాపురం పోలీస్ స్టేషన్ కి ర్యాలీగా వచ్చి సబ్ ఇన్స్పెక్టర్ మౌనిక కి మెమొరండం అందజేసిన స్థానిక ఎమ్మెల్యే నిమ్మకాయల



చినరాజప్ప డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు మరియు పెద్దాపురం పట్టణ మన పెద్దాపురం ఫేస్బుక్ పలు స్వచ్ఛంద సేవా సంస్థలు పెద్దాపురం పట్టణ మహిళలు.పెద్దాపురం రాజుగారి వీధి నుండి బైక్ ర్యాలీగా తరలివచ్చి పెద్దాపురం పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు.వెంటనే యూట్యూబర్ తులసి చందు పై వెంటనే చర్యలు తీసుకోవాలని యూట్యూబెర్ తులసి చందు ని పెద్దాపురం తీసుకువచ్చి ఇక్కడ జరిగే వాస్తవాలు తెలియజేయాలని పోలీసులను కోరారు.

# వైద్య సేవకు మించిన సేవ లేదు





## - వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 27 (నిజం చెపుతాం)సమాజంలో వైద్య సేవలు ఎంతో గొప్పవని ఆపత్కాలంలో వైద్య సేవలు అందించే వైద్యులు భగవంతునితో సమానమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలో పాతబస్టాండ్ ఎదురుగా వైద్యుడు వివేక్ నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోలివర్, ఎండోస్కోపీ, వైద్యశాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వైద్యశాలలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు.వైద్యాన్ని వ్యాపారంగా మార్చకూడదని బాధితులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్లచందర్, పట్టణ పట్టణ ప్రముక వైద్యులు పగిడాల శ్రీనివాస్ ,మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు దొనికేన రాజమొగిలి చిత్రపటం వద్ద ఘన నివాళులు...





## - నిజం న్యూస్ సత్యనారాయణ వై7 న్యూస్ పాపారావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం, లెనిన్ నగర్ (గోల్డ్ షాప్ లైన్) గ్రామానికి చెందిన జన ప్రభంజనం రిపోర్టర్ ప్రేమ్ వెలుగు నిఘ రిపోర్టర్ శ్రీను వారి తండ్రి కీర్తిశేషులు దొనికేన రాజ మొగిలి దశదినకర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన నిజం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సత్యనారాయణ వై7 న్యూస్ సీఈఓ పాపారావు సాదిక్ పాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం సొంతం అవుతుంది..





రామగుండం జూలై 27, (నిజం న్యూస్)ఐక్యంగా ఉంటే అన్ని రంగాలలో గెలుపు సాధిస్తారు.. పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో.. పద్మశాలి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పురస్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా,550 మార్కులు పొందిన 35 మంది విద్యార్థులను కమిటీ సభ్యులతో కలిసి సత్కారించి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.తదుపరి ఎమ్మెల్యే విజయరమణ రావు ని పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలు ఐక్యంగా ఉండి తమ కుల బాంధవుల విద్యార్థులను ప్రోత్సహించాలని లక్ష్యంతో అండగా నిలిచి వారిని ఘనంగా సన్మానిస్తూ,నగదు పురస్కారం అందించడం అభినందనీయమన్నారు.జిల్లాలో ఉన్న పద్మశాలిలందరూ ఐక్యంగా ఉండేవిధంగా తోడ్పడుతానని రానున్న రోజుల్లో రెండు సంఘాలను ఏకం చేసి ఏకతాటిపైకి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు.పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేలా సహకరించాలని జిల్లా కమిటీ కోరగా కుల బలంతో పాటు,ప్రజాసేవ చేసే తత్వం ఉండాలని ఇతర కులాలను కలుపుకు పోతూ ఐక్యంగా ఉంటే విజయం తధ్య మవుతుందని ప్రతి ఒక్క వ్యక్తి సేవ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలని కమిటీ సభ్యులు కోరగా త్వరలో జిల్లా సంఘంకు స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో..పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య,హడా కమిటీ కన్వీనర్ వలస నీలయ్య,తెలంగాణ ప్రాంత పద్మశాలి రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వాసాల రమేష్,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్,గుండేటి రాజేష్,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కార్యదర్శి బూర్ల లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కోమటిపల్లి సదానందం,పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెగడ చందు,పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్,మండల అధ్యక్షులు,సబ్బని రాయమల్లు లతోపాటు,జిల్లాలోని అన్ని మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులతో పాటు, కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు,కుల బాంధవులు, విద్యార్థిని,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ కు అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం..

## - మియాపూర్‌కు గర్వకారణం జాతీయ గౌరవం..



శేరిలింగంపల్లి, జులై 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, విశ్వ ఆర్ట్స్ , మన కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజా మహోత్సవం సందర్భంగా, మియాపూర్‌కు చెందిన ప్రముఖ సామాజిక సేవాకారుడు, యలమంచి ఉదయ్ కిరణ్ ఫౌండ ర్, చైర్మెన్ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ వేడుకలో, సమాజంపై కలుగజేసిన విశేష ప్రభావాన్ని గుర్తించి, అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న పురస్కారం యలమంచి ఉదయ్ కిరణ్ కి అందజేయబడింది. ఇది వ్యక్తిగత కృషికే కాక, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలకు గుర్తింపుగా నిలిచింది.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, కళాకారులు, విద్యావేత్తలు, సామాజిక నాయకులు పాల్గొని యలమంచి ఉదయ్ కిరణ్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. ఈ పురస్కారం నా వ్యక్తిగత గౌరవంగా కాదు. మియాపూర్ ప్రజల ఆశీర్వాదంతో, నా వెంట నడిచిన ప్రతి సేవాదారుని, మద్దతుదారుని సమిష్టిగా అంకితం చేస్తున్నాను. ఇది మరింత సేవకు ప్రేరణగా మారుతుంది," అని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలకు సేవా స్ఫూర్తిని పంచుతూ, సమాజంలో మార్పు తేవాలనే సంకల్పాన్ని మరింత బలపరిచింది అని ఆయన తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వదిలి పెట్టడంలో అంతర్యం ఏమిటి?



మాడ్గుల జులై 27 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ పంచాయతీలోని అసిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు అందుగుల గ్రామపంచాయతీలోని వాగు నుండి ఇసుక తరలించడానికి అనుమతులు ఉన్నాయని ట్రాక్టర్ యజమానులు తన ఇష్టానుసారంగా ఇసుక తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా శనివారం నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు సాయంత్రం ఆరు గంటల సమయంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లను ఆపి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు స్పందించక పోవడంతో 100కు సమాచారం ఇవ్వగా వారి సూచన మేరకు గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఐదు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడ ఏం జరిగిందో తెలియదు గానీ అదుపులోకి తీసుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్లను వదిలి పెట్టడంలో గ్రామస్తులు సంబంధిత అధికారుల తిరుపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఏదేమైనా ఇందిరమ్మ ఇండ్ల ఇసుక కొరకు అనుమతి ఇచ్చే ట్రాక్టర్లు కమర్షియల్ అయి ఉండాలి కానీ ఆ నిబంధనలు ఏమి పట్టించుకోకుండా మాడ్గుల మండల ఇన్ చార్జి అభివృద్ధి అధికారి వేజన్న వ్యవసాయం కొరకు తెచ్చుకున్న ట్రాక్టర్లకు ఇసుక,మట్టి తరలింపుకు అనుమతి ఇవ్వడంలో అంతర్యం ఏమిటో అంతు చిక్కడం లేదని మండల ప్రజలు బహిరంగంగానే చెపుతున్నారు.ఏదేమైనా మాడ్గుల మండల అధికారుల తీరిపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపి పోలీసుకు పట్టించి పోలీసులు మార్గమధ్యలో వదిలిపెడతారు అనే ఉద్దేశంతో ట్రాక్టర్ల వెనుక నుండి పోలీస్ స్టేషన్ వరకు కారులో వచ్చి అక్రమ ఇసుక ట్రాక్టర్ల పై కొంచెం దృష్టి సారించండి సార్ అని వేడుకోగా సంబంధిత పోలీస్ అధికారులు మాత్రం దానికి భిన్నంగా మీరు పోలీస్ స్టేషన్ కు తాగి వచ్చారు ఇసుక ట్రాక్టర్లను ఆపే అధికారం మీకు ఎవరిచ్చారు అని కోపంతో బ్రీత్ ఎనలైజేషన్ నిర్వహించి అక్రమ కేసులు బనయించడం ఎంతవరకు సమంజసం అని బాధితులు లోలోపల కుంగిపోవడం గమనార్హం. ఈ విషయంపై సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు చొరవ చూపి అక్రమ దందాలకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**సీఐ వివరణ :** ఇందిరమ్మ ఇండ్ల కొరకు అందుగుల వాగు నుండి ఆసిరెడ్డిపలి వరకు ఇసుక తెస్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నది వాస్తవమే వాటిపై విచారణ జరపగా అనుమతి పత్రాలు ఉండడంతో ట్రాక్టర్లను వదిలిపెట్టినట్టు సిఐ వేణుగోపాల్ రావు చెప్పారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుపై మంత్రుల సమీక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ సత్యనారాయణ జూలై 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసిలో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఉభయ జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్షలో జిల్లాలో కురుస్తున్న వర్షాలు, ముంపు సమస్యలు, సీజనల్ వ్యాధులు, రైతులకు ఎరువుల లభ్యత, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, అభివృద్ధి పనుల పురోగతి, రేషన్ కార్డుల పంపిణీ, సంక్షేమ పథకాల అమలుపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...- గతేడాది మాదిరిగా ముంపు పరిస్థితులు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన, ముంపు ప్రాంతాల్లో తాత్కాలిక నివాస శిబిరాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు పునరుద్ధరణకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.- సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఔషధాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ఇసుక సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. - అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువుల్లో పూర్తి చేయాలన్నారు.- రైతులకు ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలన్నారు.\nసంక్షేమ పథకాలు ప్రయోజనాలు ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా ప్రభావం చూపేలా ఉండాలని, అధికారులు ఫీల్డ్‌లో ఉండి ప్రజల సమస్యలు గుర్తించి తక్షణ స్పందన కనబర్చాలని తెలిపారు.- అభివృద్ధి అనేది కంటికి కనిపించే ఫలితంగా ఉండేలా పనులు జరగాలన్నారు. ప్రతి కుటుంబం భద్రతగా, అభివృద్ధిగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ ప్రయత్నం కొనసాగుతోందన్నారు.

# న్యాయ వాదికి శుభాకాంక్షలు తెలిపిన తోటి న్యాయ వాదులు.



శేరిలింగంపల్లి, జులై 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సీనియర్ న్యాయవాది షేక్ జాకీర్ హుస్సేన్ 53 వ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి కోర్ట్ న్యాయ వాదులు మరియు ఇతర కోర్ట్ న్యాయ వాదులు షేక్ జాకీర్ హుస్సేన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాటు ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ రామకృష్ణ, యాదయ్య, భూమా రమేష్, శ్రీనివాస్, కోమలత, సుస్మిత, పాతిమా, శరత్ తేజ, శ్రీనివాస్ గౌడ్ మరియు ఇతరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు .

# కార్పొరేటర్ శ్రీకాంత్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దూలం రాజు గౌడ్..



శేరిలింగంపల్లి,జులై 27 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఆదివారం రోజు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మ దిన సందర్భంగా ఎం.ఎ నగర్ కి చెందిన దూలం రాజు గౌడ్అద్వర్యంలో వారి మిత్ర బృందం రాజు ముదిరాజ్, బాబ్జీ, మహేష్ లు ఉప్పల పాటి శ్రీకాంత్ నివాసం నాగార్జుననగర్ లో వారి జన్మదిన వేడుకలలో ఆయనను కలసి శాలువా తో సత్కరించి కేక్ కట్ చేయించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పిలిస్తే పలికే ప్రజానాయకులు మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని రాజకీయ రంగం లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.


# కొండ ఆనంద్ కు నివాళులుర్పించిన ప్రముఖ పారిశ్రామికవేత్త తౌర్ర విష్ణు



ఆత్మకూర్(ఎం) జులై 27(నిజం చెపుతాం) మండల కేంద్రానికి చెందిన కొండ ఆనంద్ దశదినకర్మలో ప్రముఖ పారిశ్రామికవేత్త,పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తౌర్ర రమేష్, గర్దాస్ లింగయ్య,నల్ల నరసయ్య,రచ్చ బిక్షపతి,రచ్చ జ్ఞానేశ్వర్, ఎలగందుల శ్రీనివాస్, గుర్రం నరసింహ, బోడ యాదగిరి, గర్దాస్ అనిల్, గుర్రం బిక్షపతి ,గర్దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు,

# వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేత

తుర్కపల్లి, జూలై 27(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామానికి చెందిన జాలిగాం ఏసుదాస్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే సహకారంతో లక్ష రూపాయల ఎల్ ఓ సి ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం అందజేశారు. ఈ సందర్బంగా ఏసుదాసు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్, నియోజకవర్గ ఎం ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ గౌడ్, ఇంద్రపాల కృష్ణ, ఆంజనేయులు ,ప్రవీణ్, మేకల రామచంద్రం, కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.



# ప్రేమనగర్ లోతట్టు ప్రాంత ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: జూలై27( నిజం చెప్తాం) ఈ సందర్భంగా గతంలో చిన్నపాటి వర్షాలకి ఇండ్లలోకి వర్షపు నీరు చేరుతుండేనని, కానీ ఇప్పుడు ఎమ్మెల్యే కార్పొరేటర్ ఎప్పటికప్పుడు అనునిత్యం తీసుకుంటున్నటువంటి ముందు జాగ్రత్త చర్యల వల్ల ఎంతటి భారీ వర్షం పడిన చుక్క నీరు కూడా ఇంటి ముందు ఉండడం లేదని ప్రేమనగర్ బస్తీ ప్రజలు తెలియజేశారు అలాగే ఇటీవల ప్రేమ్ నగర్ లో ఎమ్మెల్యే గారు పవర్ బోర్ ని ఏర్పాటు చేయడంతో స్థానిక బస్తీ ప్రజలకు నీటి సమస్య లేకుండా ఉన్నదని ప్రజలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబర్పేట్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్ పాక నర్సింగ్ గంగపుత్ర సంతోచారి, సునీత,సునీల్,సురేందర్, సురేష్,రాజు,మహేందర్,శివ



గంగమణి,గౌసియా బేగం, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్తాయి పోటీల్లో పెద్దపల్లి జిల్లా బాక్సర్లకు పథకాలు

రామగుండం జులై 27, (నిజం న్యూస్) గత మూడు రోజుల నుండి షేక్ పేట హైదరాబాద్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ పోటీలలో పెద్దపల్లి జిలా తరపున పాల్గొన్న, దాసరి పద్మా హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగర్తి విద్యార్థులు ఐదుగురిలో ముగ్గురు పథకాలు సాధించారు.పిట్టల వర్షిత డాటర్ ఆఫ్ రవి 58-61 కేజి ల విభాగం హైదరాబాద్ వర్సెస్ పెద్దపల్లి ఫైనల్ మ్యాచ్ లో ఓటమి తో సిల్వర్ మెడల్ సాధించిందిముద్దమల్ల అజయ్ కుమార్ సన్నాఫ్ రాజ్ కుమార్ 52-55 కేజీల విభాగంలో..అదిలాబాద్ వర్సెస్ పెద్దపల్లి సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఓటమి చెంది బ్రాంజ్ మెడల్ సాధించాడు.కొలిపాక అక్షర డాటర్ ఆఫ్




శ్రీనివాస్ 35-37 కేజీ ల విభాగంలో..రంగారెడ్డి వి/ఎస్ పెద్దపల్లి సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఓడి బ్రాంజ్ మెడల్ సాధించారు.పాల్గొన్న ఐదుగురు విద్యార్థుల్లో 3 ముగ్గురు రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించి,బాక్సింగ్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా సత్తా ను చాటారు.ఒకే పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పథకాలు సాధించడం పట్ల పెద్దపల్లి జిల్లా యువజన మరియు క్రీడల శాఖా అధికారి ఏ.సురేష్,ఓదెల ఎంఈఓ వై.రమేష్ విద్యార్థులకు మరియు ఫిజికల్ డైరెక్టర్ శ్రీ విష్ణు ను అభినందించారు. పాఠశాల అధ్యాపక బృందం మరియు కనగర్తి గ్రామస్తులు రాష్ట్ర స్థాయిలో పిల్లలు సాధించిన విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# జగిత్యాల జిల్లా వ్యవసాయ సహకార సంఘంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్





జగిత్యాల, జులై 27 (నిజం చెపుతాం) ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా ఆధార్ కార్డుతో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. ఆదివారం రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్యాక్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ యూరియా, ఇతర ఎరువుల స్టాక్ వివరాలను, ఎరువుల సరఫరా పై యూరియా ప్రతీ రైతుకి ఎన్ని బస్తాలు సరఫరా చేస్తున్నారో పరిశీలించి వారి యొక్క భూమి వివరాలను డాటా ఎంట్రీలో తనిఖీ చేశారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటకు అవసరమైన ఎరువులు మాత్రమే సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. రికార్డులు పరిశీలించి స్టాక్ ఎంత వచ్చింది ఎంత సరఫరా చేసాం అన్నది తప్పనిసరి రికార్డ్ చేసుకోగలరని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రైతులకుఎవరికైనా ఎక్కువ మొత్తంలో ఎరువులు 28 కోరమండల్, డిఏపి, యూరియా, బస్తాలు ఎక్కువ పంపిణి చేసినట్లయితే అట్టి సొసైటీ సిబ్బంది పై మరియు వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తప్పని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల జిల్లా మున్సిపల్ అధికారి స్పందన మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వినీల సహకార పాక్స్ కార్యదర్శి.మరియు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

## - కన్నాయిగూడెం ఎస్సై ఈ.వెంకటేష్

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 27 (నిజం చెపుతాం)ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లో మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కన్నాయిగూడెం ఎస్ఐ ఈ వెంకటేష్ ఆద్వర్యంలో గుట్టల గంగారం, తూపాకుల గుడెం బ్యారేజి వద్ద పోలిసులు విస్తృతంగా తనిఖీ చేసారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చెస్తూ. అలాగే గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దు, అటవీ సమీప ప్రాంతాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి, మారుమూల గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,ఈ నెల ఇరవై ఎనిమిది నుండి ఆగష్టు మూడవ తారీఖు వరకు మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా.. తనిఖీలను ముమ్మరం చేశారు. చత్తీస్‌గఢ్



నుండి కన్నాయిగూడెం వచ్చిపోయే వాహానాలను తనిఖీ చేసీ అనుమానాస్పద వ్యక్తులను విచారించి వదిలేశారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించమని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.






జగిత్యాల, జూలై 27 (నిజం చెపుతాం జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఎస్ కే ఎన్ ఆర్ గవర్నమెంట్ డిగ్రీ %డ% పీజీ కళలశాలలో ఆదివారం రోజు నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ మరియు గ్రామ పాలన అధికారి పరీక్ష లు నిర్వహించిన పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఈ సందర్భగా కలెక్టర్ అన్ని పరీక్ష హాల్లో తిరిగి పరీక్షలు రాస్తున్న వారిని పరిశీలించడ జరిగింది. లైసన్స్ సర్వేయర్ పరీక్షకు మొత్తం 148 అభ్యర్థులకు గాను 127 మంది హాజరు అయినారు. అలాగే గ్రామ పాలన అధికారి అభ్యర్థులు 29 గాను 21 మంది హాజరు అయినారు పరీక్షల నిర్వహణ పట్ల కలెక్టరు గారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ అరిగేల అశోక్, పరిశీలకుడు ఎస్సీ అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, నోడల్ అధికారి ఆర్.వెంకట్ రెడ్డి, ఆర్డీవో జీవకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్పందన,శ్రీనివాస్ తహసీల్దార్మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పదో వర్ధంతి నేడు..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) జులై 27 :- ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ (1931 అక్టోబరు 15 - 2015 జులై 27) భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగారు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు. భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో-%×ూ=ూ%)లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశారు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్ (మిస్సిలే మాన్) గా పేరుగాంచారు. కలామ్ ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్-%××% అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతన్ని అభ్యర్థిగా ప్రతిపాదించగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్ధతు తెలిపింది. ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై



గెలిచాడు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను రెండవ స్థానంలో ఎంపికైయ్యారుఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐమ్) షిల్లాంగ్‌లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు, కలామ్ కుప్పకూలిపోయాడు. 2015 జూలై 27 న, 83 సంవత్సరాల వయసులో, గుండెపోటుతో మరణించారున స్వస్థలమైన రామేశ్వరంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమానికి జాతీయ స్థాయి ప్రముఖులతో సహా వేలాది మంది హాజరయ్యారు, అక్కడ ఆయనను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో ఖననం చేశారు. భారతరత్న, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పదో వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి హృదయపూర్వక ఘన నివాళి.....

# అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు

చందుర్తి జులై 27(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద రైతు సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య ఆధ్వర్యం లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 10 వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి 2 నిమిషాలు మౌనం పాటించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త యువతకు మార్గనిదేశకుడు, జీవితాంతం దేశ ప్రతిష్ఠత కోసం తపించిన దేశభక్తుడు, భారత మాజీ ప్రథమ పౌరుడు డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు.. ఆయన సేవలు ఎనలేనివని, ఆయన మనమధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు.. యువత ఆయన అసాయసాధనకై ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని, చేస్తామని, గ్రామాలు అభివృద్ధికై



అనునిత్యం ఆయన పాటుపడేవారని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మర్రి రాములు , రవీంద్ర రెడ్డి, లింగంపల్లి రాములు, బత్తుల వంశీ, బత్తుల శ్రవణ్, అక్కనపెల్లి రాజేందర్, మర్రి చిన్న రాములు, లక్కర్సు రాజేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో.. పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 27 :- హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు చిప్పాడ కేశవరావు గారి జయంతి సందర్భంగా.. రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో.. సెక్రటరీ అల్లై రేవతి అధ్యక్షతన... ముఖ్య అతిథులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు గారి చేతుల మీదుగా.. పారిశుధ్య కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగిందని రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నామంటే దానికి ముఖ్య కారణం పారిశుధ్య కార్మికులే అని, ఎండని, వానని లెక్కచేయకుండా, తమ ఆరోగ్యం ఎలా ఉన్నా, అందరూ ఆరోగ్యంగా ఉండాలనే తపనతో, ధనికులు పేదవారు అని చూడకుండా ప్రతి ఇంట్లో చెత్తను సేకరించి కాకినాడను క్లీన్ సిటీగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయమని తెలిపారు. వారే గనక లేకపోతే ప్రతి ఒక్కరు అనారోగ్యాన్ని గురవుతారని అలాంటి వారిని తక్కువగా చూడడం సబబు కాదని అన్నారు. రెయిన్ బో క్లబ్ సభ్యులు ఎక్కడ ఎవరికి ఏ అవసరం ఉన్నా తమ వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారని, పేద ప్రజలకు అండగా ఉంటూ..మరెంతో మందికి ఇలాంటి సేవలు అందిస్తూ మంచి పేరుతో ముందుకు సాగాలని చప్పిడి వెంకటేశ్వరరావు కోరారుఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, అల్లై లక్ష్మి నాగేంద్ర, వేంకటేశ్వర రావు, అల్లై రేవతి, అల్లై మణి, అల్లై పవన్, అల్లై వేణు మాధవి, అల్లై ఉమా దేవి, అల్లై శ్రీనివాస్, లోహిత, డియాన్ష్ షణ్ముఖ్, జ్యోష్మిత తదితరులు పాల్గొన్నారు.

# టీజేఏ రాష్ట్రబాడీ సమావేశానికి హాజరైన సూర్యాపేట జిల్లా కమిటీ






ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ ఖమ్మం జిల్లా టీటీడీసీ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశానికి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో టి జే ఏ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. టీజేఏ యూనియన్ సూర్యాపేట జిల్లాలో బలంగా పనిచేస్తుందని హుజూర్నగర్ కోదాడ సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గాలలో కమిటీలను వేయాలని టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ టీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు రమణారావు ఆదేశించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా నూతన కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు వాసుదేవ రావు ,సూర్యాపేట జిల్లా తరఫున కొత్తపల్లిమధు, కొల్లోజు నాగేంద్ర చారి, భీమపంగు వెంకటేశ్వర్లు, గోరంట్ల శ్రీనివాస్, కొమ్ము మహేష్, పెందుర్తి సతీష్, బయ్యారపు రవీంద్ర, షేక్ నాగుల్ మీరా, మక్బూల్ పాషా, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు చారిత్రాత్మక పథకం..



- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.
- రైతులకు సరిపడా యూరియా అందించే బాధ్యత ప్రభుత్వానిది...
- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..
- ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జూలై 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై పాల్వంచలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమీక్షలో జిల్లాల్లో వర్షాభావం, వరద ముంపు, సీజనల్ వ్యాధులు, ఎరువుల సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, వనమహోత్సవ కార్యక్రమం, విద్యా రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు జిల్లాల ప్రస్తుత పరిస్థితులపై వివరాలు ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..: భారీ వర్షాలు, వరదలను ఎదుర్కొనేందుకు యాక్షన్ ప్లాన్ తో అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరా సౌర జలవికాసం పథకం కింద ఈ రైతులకు సోలార్ పంపులు, డ్రిప్, స్ప్రింక్లర్లు, ఉద్యానపంటల సాగుకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో రూ.12,600 కోట్లు ఖర్చు చేసే ఈ పథకం ద్వారా గిరిజన రైతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు 25 ఎకరాల స్థలంలో నిర్మించాలని, ఈ పాఠశాలలు ఇతర విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై వర్షాకాలంలో ప్రత్యేక దృష్టి అవసరమని, వైద్య పరీక్షలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా పేదల సంక్షేమానికి, పేదలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికే మహాలక్ష్మి పథకం, 500 కే గ్యాస్ బండ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు . భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశామన్నారు. దీనికిగాను ప్రతి సోమవారం వారం నిధులు విడుదల చేస్తున్నామన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా చేయడానికి గాను బ్యాంకు లింకేజీ ద్వారా లక్ష కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. చేపపిల్లల పంపిణిలో ఈ సంవత్సరం ప్రయోగాత్మకంగా మహిళా సంఘాల ద్వారా చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు స్థాపించడం ద్వారా వారిని అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి పని చేయాలని అన్నారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, రైతుల సమస్యలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, యూరియా తక్కువ ఉన్నట్టు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యాభివృద్ధికి మలుపుతిప్పే కార్యక్రమమని అభివర్ణించారు. ఆగస్టు రెండో వారంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ జాగ్రత్తలు పాటిస్తూ ప్రస్తుతం110 ఎం ఎం చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటుగా, కౌంటింగ్ ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువు గట్ల పైన చెరువు సామర్థ్యం, ఎన్ని చేప పిల్లలు పెంపకం చేపడుతున్నాం, వాటి యొక్క ఉత్పత్తి ఎక్కడ నుంచి మరియు వాటి ఖర్చు తదితర పూర్తి వివరాలు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు ప్రతి ఒక్క ఇంటి ఆవరణంలో ఐదు మొక్కలను నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. .రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గత పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు లేవన్న ఆయన, ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయడంపై కట్టుబడి ఉందన్నారు. వరదలు, వర్షాలకు సంబంధించి అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. జిల్లాలో సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..అధికారులు ప్రజా సంక్షేమ ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుంచుకొని పనిచేయాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్క సంరక్షణ చేపట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆగస్టు 15 నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసుకుని పంపిణీ చేయు విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలో శ్రావణమాసం సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరిగేటట్లు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రతివారం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. దీనిని ప్రజల్లోకి తీసుకోవలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధుల పైన ఉందన్నారు. పంచాయతీరాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖ పరిధిలోని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను త్వరితగతను పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట ఏర్పడిన గుంటలను పూడ్చాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నీరు కలుషితమయ్యే అవకాశం ఉందని, అలా జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు.తీసుకోవాలన్నారు. ఆస్పత్రులు, వసతి గృహాలు పర్యవేక్షించడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ప్రతి నెల ఒక ప్రణాళిక ద్వారా ఆసుపత్రులు వసతి గృహాలు పరిశీలించి నివేదికలు అందచేయాలని ఆదేశించారుఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్, ఎస్పి రోహిత్ రాజు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ జిడికె వన్ ఇంక్లైన్ పిట్ సహాయ కార్యదర్శి కలవేణి అన్ రాజేష్ ను పరామర్శించిన ఏఐటియుసి నాయకులు



రామగుండం జూలై 27, (నిజం న్యూస్)సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిడికె వన్ ఇంక్లైన్ పిట్ సహాయ కార్యదర్శి కలవేణి రాజేష్ ఆదివారం గంగానగర్ మీలినియమ్ క్వార్టర్స్ ఏరియా దగ్గర లో జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో వైద్యం కోసం అడ్మిట్ ఐన విషయం తెలిసి పరామర్శించిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్. రాజేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను ఎల్లా గౌడ్ కోరారు. ఇంకా పరామర్శించిన వారిలో ఏఐటియుసి వన్ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్,నాయకులు నేరెళ్ళ తిరుపతి,దేవేందర్ రెడ్డి, విజయ్ కుమార్, పి.రమేష్ గౌడ్,ఎర్రగోల్ల చేరాలు తో పాటు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



యాదగిరిగుట్ట, జూలై27 (నిజంచెపుతాం) త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోబీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం లోని లక్ష్మీ నరసింహా మినీ ఫంక్షన్ హాల్ లో బీజేపీ మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పడమటి జగన్మోహన్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు,ఇదివరకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు స్థానిక సంస్థల్లో అవకాశం ఇచ్చారు ఇప్పుడు ఒకసారి బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు, కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీకు ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరని బీజేపీ పార్టీకి స్థానిక సంస్థల్లో పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వం నడపడంలో విఫలమైందని అన్నారు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాలకు అన్ని స్థానాల్లో పోటీ చేసి మెజార్టీ స్థానాలు గెలుస్తామని అన్నారు,పోటీ చేస్తున్న అభ్యర్థులను సమిష్టి కృషితో పనిచేసి గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కో కన్వీనర్ గంధమల్ల మహేష్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యనారాయణ,కళ్ళెం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్,భరత్,ఏలూరి సత్యనారాయణ, కొత్తపల్లి రమేష్,సుబ్బారు వీరస్వామి,షారాజీ లక్ష్మయ్య,చింతల సునీత,మంగ మహేందర్,కర్రె మహేందర్, కర్రె శ్రీకాంత్,పల్లెపాటి బాలయ్య, కంకల సిద్దులు,గుజ్జ ఉపేందర్,నగేష్,స్వామి,భాను,చింతల శ్యామ్,రాజు తదితరులు పాల్గొన్నా

## గిరి కొండల్లో మెరిసిన విద్య కుసుమం " మేస్రం మారుబాయి

- చదువుపై ధ్యాస విజయమే శ్వాస
- భవిష్యత్తుపై ఆశ కష్టాలు ఎదురైనా పట్టువదలనీ మేస్రం మారుబాయి
- యూజీసీ నెట్ అర్హత
- పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీ పీజీ
- స్వేరోస్ పొద్బలంతొ ఉన్నత శిఖరాలకూ
- అప్పటి స్వేరో జిల్లా సభ్యులకీ కృతజ్ఞతలు
- జిల్లా కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తున్న మారుబాయి కి పలువురి ప్రశంసలు

తలమడుగు జులై 27 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : చదువవే నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది అనే అక్షర సత్యానికి నిజమైన నిదర్శనం మేస్రం మారుబాయి రాజ్ గొండ్ ఆదివాసీ గిరిజన గూడెంలో వెలిసిన ఆణిముత్యం. వివరాల్లోకి వెళ్తే తలమడుగు మండలంలోని ఎత్తైన కొండపైన ఎలాంటి సౌకర్యాలకు నోచుకొని మారుమూల ఆదివాసీ గ్రామమైన రత్నపూర్ లో 2020 సంవత్సరంలో మారుబాయికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సొసైయాలజీ విభాగం లో పాండిచ్చేర్రీ యూనివర్సిటీ కి సెలెక్ట్ అయ్యారు. ఆదివాసీ రాజ్ గొండు బిడ్డ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అప్పట్లో ఇంటర్ చదవడమే గొప్పగా భావించే ఆ గ్రామంలో 10వ తరగతితో పాటు ఇంటర్ చదిన మొట్టమొదటి అమ్మాయి మారుబాయి మాత్రమే ఇంటర్మీడియట్ లో 900 పై గా మార్కులు సాధించింది అయినా తల్లిదండ్రులకు నాన్నమ్మకూ చదువుపై అవగాహన రాహిత్యాం, మూఢనమ్మకాలు కట్టుబాట్లు వల్ల ఇంకా పై చదువులు చదివితే పెళ్ళి సంబంధలాడప్పుడు ఆ స్థాయి అబ్బాయి దొరకడం కష్టం అనే అపోహ ఉండేది అప్పట్లో ఇదే గొప్ప ఇక చదువు చాలు అనే భావనలో కుటుంబ సభ్యులు ఆ అమ్మాయిని ఒంటరిగా పాండిచ్చేరి అంత దూరం పంపమని ఖరాఖండీగా చెపుతు అంత పెద్ద చదువలేము అనే అపనమ్మకంలో అధైర్యంతో భీష్మించుకొని ఉన్నారు మారుబాయి విషయం తెలుసుకున్న అప్పటి స్వేరోస్ జిల్లా అధ్యక్షులు పెంటపర్తి ఊశన్న ప్రధాన కార్యదర్శి భగత్ అడేల్లు అధికార ప్రతినిధిగా ఉపారపు సత్యరాజ్ వారి కుటుంబ సభ్యులను కలవడానికి వారిలో ఆత్మస్థైర్యము నింపడానికి 2020 సంవత్సరంలో 25 కిలోమీటర్లు అదిలాబాదు నుండి ఝరి పూనగూడ వరకు బైక్ లపైన వెళ్లి అక్కడి నుండి ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ గుట్ట పైన ఉన్న రత్నపూర్ గ్రామానికి చేరుకున్నారు అప్పట్లో ఆ ఊరిలో కరెంట్ ఫోను నెట్ వర్క్ సౌకర్యం లేనే లేదు అస్తవ్యస్తమైన ఎగుడు దిగుడు రాళ్ళ దారి వర్ష కాలంలో నరక యాతనం పడుతూ మారుబాయి ఇంటికి వెళ్లారు స్వేరోస్ జిల్లా కమిటీ సభ్యులు వీరు వెళ్లే సరికి మారుబాయి అమ్మానాన్నలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లగా మారుబాయి అమ్మానాన్న వచ్చేవరకు ఎదురుచూసి వచ్చిన తర్వత వారికి విద్యా యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ మీ బిడ్డ గొప్ప విద్యావంతురాలు చదివితే అభివృద్ధి చెందుతుంది అని మిగిలిన పిల్లలు చదవడానికి స్ఫూర్తి గా నిలిస్తుంది ఇది చూసి పిల్లలు చదవడానికి ముందు వస్తారు అని వారికీ చదువు మీద అవగాహనా కల్పించి ఆమెను పై చదువులు చదవడానికి మారుబాయి కి మార్గం సుగమం చేశారు ఈ సందర్భంగా తనకు సహాయ సహకారాలు అందించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు

### మెస్రం మారుబాయి



అసిస్టెంట్ ప్రొఫెసర్ యూజీసీ నెట్ కి అర్హత సాధించాను నా జీవితంలో మార్గదర్శక కాంతిగా ఉన్న వారందరికీ ముఖ్యం గా నన్ను నమ్మి నాలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించినా ఉన్నత చదువు కు బాటలు వేసిన స్వేరోస్ టీం సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను మీ ప్రోత్సాహం మరియు మద్దతు నన్ను ఉన్నత విద్యలో మొదటి అడుగు వేయడానికి సహాయపడింది వారు నా తల్లిదండ్రులను ఒప్పించి వేరే రాష్ట్రంలో చదువుకోవాలనే నా కలలను నమ్మేలా వారిని ప్రేరేపించిన విధానానికి నేను ప్రత్యేకంగా కృతజ్ఞురాలిని నాపై మీకున్న నమ్మకం నిజంగా నా జీవిత గమనాన్ని మార్చివేసింది. నాకు బలమైన మద్దతుగా నిలిచినందుకు అందరికి ధన్యవాదాలు



పెంటపర్తి ఉషన్న ఉపాధ్యాయులు ( మాజీ స్వేరో జిల్లా అధ్యక్షులు ) : మారు బాయి కుటుంబ సభ్యులకుఅన్ని రకాలుగా నచ్చ చెప్పే ప్రయత్నం చేశాం మా మీద నమ్మకంతో సరే అన్నారు మా ప్రయత్నం సఫలం కోర్సు పూర్తి అయ్యేంతవరకు మేము చేదోడువాదోడుగా సొంత చెల్లెలుగా భావించి అండగా ఉంటామని వెన్నంటే ఉంటూ ప్రోత్సహిస్తామని నమ్మకం కల్పించే ప్రయత్నం చేశాము మీకు ఏ అవసరం వచ్చినా కాల్ చేయండి అని మారుబాయుకి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది గ్రామ పటేల్ గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి అప్పటి గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఆర్ యస్ ప్రవీణ్ కుమార్ ఉన్నత విద్యకు ఎలాంటి ఆటంకం రాకుండా అండగా ఉంటారు అని వివరించడం జరిగింది అప్పుడు బలవంతంగా ఒప్పుకున్నారు. కానీ ఇప్పుడు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అమ్మాయి పాండిచ్చేరి యూనివర్సిటీ పంపే వరకు మా టీం సభ్యులు పట్టు విడువలేదు. మారుబాయి మట్టిలో మాణిక్యం అవరోధాలు అడుగు అడుగునా అడ్డు తగిలినా తన స్థితి, ఆర్థిక పరిస్థితి ప్రతిదీ తనకు అనుకూలంగా సానుకూలంగా మార్చుకోనీ విజయం సాధిస్తున్నారు మా చిరు ప్రయత్నం ఆమె విజయానికి సోపానం ఆమె విజయానికి మేము స్ట్రాంగ్ పిల్లర్ గా మమ్మల్ని మారుబాయి భావించడం మాకు



సావిత్రి బాయి పూలే గారిని ఆదర్శం చేసుకొని తన బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకున్న మారుబాయి ఉన్నత విద్యను అభ్యసించిన తీరు ఎంతో ప్రసంసానీయం మారుమూల ప్రాంతం నుండి విద్య కుసుమంగా ఎదిగి మారేందరికో స్ఫూర్తి గా నిలుస్తున్న మారుబాయి భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలకు ఎదుగుతుంది అనే నమ్మకం ఉంది ఆడపిల్లలు మారుబాయి ని స్ఫూర్తి గా తీసుకోని ముందుకు వెళ్ళాలి

సత్యరాజ్ ఉపారపు
సామాజిక విశ్లేషకులు
ఫౌండర్
రత్న సాన్వి వెల్ఫేర్ సోసైటీ

## ముదిగొండ మండలంలో రేషన్ కార్డులు పంపిణీ. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు



### - రేషన్ కార్డుల పంపిణీలో మల్లు నందిని విక్రమార్క, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..

ముదిగొండ,జూలై 27,నిజం చెపుతాం ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో రేషన్ కార్డులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మల్లు నందిని %ా%.మాట్లాడుతూ ఇందిరమ్మ పాలన ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చి దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు,రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం తీసుకువస్తుందని పేర్కొన్నారు..వేల కోట్ల రూపాయలతో మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు దక్కిందన్నారు,మహిళలకు ఉచిత బస్సు, రూ. 5వందల గ్యాస్, విద్యుత్ సబ్సిడీ,పేదలకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం, రేషన్ కార్డులు,రైతులకు బోనస్,రుణమాఫీ,విద్య,వైద్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## 42 % బీసీ రిజర్వేషన్లలో 10% ముస్లింలకు

# పంచుతామంటే జరిగేది యుద్ధమే

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, ఎంపీ డీకే అరుణమ్మ





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 27 (నిజం చెపుతాం) నేడు లక్ష్మి కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్త రెడ్డి సమన్వయంతో వనపర్తి నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. గద్వాల మీదుగా జిల్లా కేంద్రానికి చేరుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు గారికి మర్రి కుంట ఎకో పార్కు దగ్గర జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తీస్తూ చత్రపతి శివాజీ చౌరస్తాలో పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు మరియు ఎంపీ డీకే అరుణమ్మ మాజీ ఎంపీ పోతుగంటి రాములు ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు నారాయణను భారీ క్రేన్ ద్వారా .గజమాలతో స్వాగతించడం జరిగిందికార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ పాల్గొనడం జరిగింది. ముఖ్యఅతిథి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వేలాదిమంది చదువుకున్న యువత నిరుద్యోగులుగా నోటిఫికేషన్ల కొరకు జాబ్ మేళాల కొరకై పట్టాలు చేత పట్టుకుని తిరుగుతున్నారని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ జాబ్ క్యాలెండర్ ఏమైందని కాంగ్రెస్ పార్టీ ఇప్పటిదాకా ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్కూల్ కాలేజీలలో గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరకడం వల్ల యువత పెడదారి పడుతున్నారని డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి యువకులను మాదక దవ్యాలకు బానిసలుగా చేసి రాష్ట్రాన్ని మాదకద్ర వేల తెలంగాణగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల జాగీర్ కాదని పార్లమెంట్లో తెలంగాణ బిల్లు సమయంలో టిఆర్ఎస్ పార్టీ కున్న ఇద్దరి ఎంపీలు కూడా ఓటింగ్లో పాల్గొనలేదని కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేకునా బిజెపి పార్టీ సంపూర్ణ మద్దతుతోనే బిల్లు పాస్ అయి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించింది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేశారని టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రజలు బిజెపి పార్టీ వైపు చూస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల అవినీతిరహిత పాలన వికసిత్ భారత్ లక్ష్యాన్ని గడపగడపకు తెలియజేసి స్థానిక ఎన్నికల్లో బిజెపికి ఘనవిజయం సాధించి పెట్టాలని చెబుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన బీసీలకు 42% రిజర్వేషన్లపై బిజెపి కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తుందని బీసీల 42% రిజర్వేషన్లలో ముస్లింలకు 10%ఇవ్వడం బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి రిజర్వేషన్ ఇస్తేనే హైకోర్టు కొట్టి వేసిందని రాబోయే డబుల్ ఇంజన్ బిజెపి ప్రభుత్వంలో ముస్లింలను కలపకుండా 42% రిజర్వేషన్ కేవలం బీసీలకే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు మాజీ మంత్రివర్యులు శ్రీమతి డీకే అరుణమ్మ మాట్లాడుతూ పేద ప్రజలత ఆర్థికంగా ఎదగాలని ఆర్థికంగా ఎదిగిన రోజే పేదరికం పోయి ఆర్థిక సమానత్వంసాధ్యమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంతో పేదలకు మహిళలకు యువకులకు రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విద్యారంగం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ పట్టణాలతో సమానంగా గ్రామాల అభివృద్ధిని కూడా అత్యధిక కేటాయిస్తున్నారని కరోనా సమయము నుండి నేటి వరకు 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా ఐదు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నారని ప్రతి రైతుకుపీఎం కిసాన్ సన్మానిది 6000/ఏ ఇస్తూ చరిత్రలోనే అత్యధికంగా రైతులకు మద్దతు ధర 2360/- మరియు ఎరువులకు ఇచ్చే సబ్సిడీతో ప్రతి రైతుకు ఎకరానికి 21000/- సాయం నరేంద్ర మోడీ అందిస్తున్నాడని ఈ విషయాలను ప్రతి కార్యకర్త ప్రతి రైతుకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఉందని ఈనాడు ఏ గ్రామానికి పోయిన ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణలో కూడా బిజెపి అధికారంలో రావాలని ప్రజలనుకుంటున్నారని దానికి బీజం వేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్లు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎంపీపీ జిల్లా పరిషత్ చైర్మన్ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ లను అత్యధికంగా బిజెపి గెలవాలని పదేండ్ల అవినీతి టిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపించారని 421 హామీలతో అధికారంలోకి వచ్చి 20 నెలలైనా మాటలు తప్ప రేవంత్ చేతుల్లో లేదని రెండు వేల పెన్షన్ 4000 చేస్తాం ప్రతి ఆడబిడ్డకు 2500 ఇస్తాం కళ్యాణ లక్ష్మి స్కీం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం నిరుద్యోగ యువతకు ప్రతినెల 4 నిరుద్యోగ భృతి డిగ్రీ చదివే అమ్మాయిలకు ఉచిత స్కూటీ ఎస్సీ ఎస్టీలకు అధిక శాతం నిధులు ఇస్తామని రైతు భరోసా రైతులకు రైతు కూలీలకు కౌలు రైతులకు ఏడాదికి 15000 రెండు లక్షల రుణమాఫీ మొదలగు కాంగ్రెస్ వైఫల్యాలను మరియు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరవేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ మాజీ ఎంపీ పోతుగంటి రాములు జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి గత ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ మాజీ శాసనసభ్యులు డా.రావుల రవీంద్రనాథ్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ గౌని హేమారెడ్డి మోర్చాల రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం జ్యోతి రమణ చిత్తారి ప్రభాకర్ కదిరే మధు అలివేలమ్మ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ జిల్లా నాయకులు సుమిత్రమ్మ కుమారస్వామి వెంకటేశ్వర రెడ్డి బాశెట్టి శ్రీను సీతారాములు పెద్దిరాజు బోయల రాము శివారెడ్డి తిరుమలేష్ బాబురావు రాఘవేందర్ గౌడ్ అశ్విని రాధా ఎండి ఖలీల్ రవి నాయక్ ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ గౌడ్ వెంకటేష్ తిరుపతిరెడ్డి చెన్నయ్య బుచ్చిబాబు గౌడ్ నాగరాజు క్రాంతి నాయుడు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగాసనా పోటీల్లో మహాత్మా జ్యోతి పూలే బీసీ సంక్షేమ గురుకుల మణుగూరు బాలురు పాఠశాల విద్యార్థుల విజయభేరి






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు జూలై 27 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జిల్లా కేంద్రంలోని హనుమాన్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించినా పోటీలలో అండర్ 14 విభాగంలో ట్రెడిషనల్ యోగాసనాల పోటీలో మొదటి బహుమతి వల్లేపు వంశీ ఏడవ తరగతి బి రెండవ బహుమతి జి తరుణ్ మరియు కొత్తపల్లి కౌశిక్ మూడవ బహుమతి పాయలీ శివ కుమార్రిథయెమిక్ యోగాసనాలమొదటి బహుమతి కొత్తపల్లి కౌశిక్ పాయలి శివకుమార్రెండవ మూడవ బహుమతి గంగాధర శ్రీరామ్ వల్లేపు వంశీఫర్వాడ్ బెండ్ మొదటి బహుమతి ఆత్మకూరి సాత్విక్ ఆరవ తరగతి ఈ సందర్భంగా గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ముంజాల సురేష్ మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న అన్ని విభాగాలలో విజేతలు గా నిలవడం ఆనందంగా ఉంది వచ్చే నెల రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీల్లో విజేతలు గా నిలవడంకొరకు మరింత ఉత్సహమ్ తో ప్రయత్నం చేస్తాము అని అన్నారు పాఠశాల ప్రిన్సిపల్ రజనీ గారు విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగాసనా పోటీలకు ఎంపిక కావడం చాలా ఆనందంన్నీ వ్యక్తం చేశారు మా పాఠశాలలో యోగాకు సమయాన్ని కేటాయించి పోటీలకు సిద్ధం చెయ్యడం జరుగుతుంది దీని వలన విద్యార్థులలో శారీరకంగ మరియు మానసిక%శీ%గా ధృడంగా తయారు చేయడానికి యోగా ఉపయోగ పడుతుందని తెలిపారు

## 27 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలి...

### - తెలంగాణ 27 క్యాస్ట్ బీసీ అసోసియేషన్







సోమాజిగూడ, జూలై 27(నిజం చెప్తాం): తెలంగాణలో బీసీ జాబితా నుండి 2014 లో జీవో నెంబర్ 3 ద్వారా తొలగించిన 27 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని అప్పటి తెరాస ప్రభుత్వం నుండి, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు అనేక సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో అసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ, చివరిగా సుప్రీం కోర్టు డైరెక్షన్ ప్రకారం, నేషనల్ బీసీ కమిషన్ ద్వారా, తెలంగాణ బీసీ కమిషన్ అభ్యర్థన మేరకు, కులగనన తరువాత పైన తెలుపబడిన 27 కులాల యొక్క వ్యక్తిగత కుటుంబ వ్యక్తులు యొక్క అఫిడవిట్స్ బీసీ జాబితాలో ఎందుకు చేర్చాకోరుతున్నాము వివరిస్తూ సబ్మిట్ చేశాము, అయినప్పటికీ గత 11 సంత్సరాలుగా చేస్తున్న తాత్సర్యం వలన మా కుటుంబ వ్యక్తులు విద్య ఉద్యోగ, మరియూ, సంక్షేమ పథకాలు కూడా కోల్పోయాము. మేము ఎంతో దీన స్థితిలో వున్నాము కనుక వెంటనే బీసీ జాబితా లో కలపమని కోరుతున్నాము. మా తెలంగాణ 27 క్యాస్ట్స్ బీసీ అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది, లేని యెడల రిటైర్డ్ %×ూూా, ఞూా%, జడ్జెస్, ఇతర మేధావులు సమక్షంలో ఒక నిర్ణయం తీసుకొని %ు=ా% ప్రభుత్వం తీసుకొని వొచ్చిన జీవో 3 విడుదల రాజ్యాంగ విరుద్ధం గా జరిగిన ప్రక్రియ ( సీక్రెటరియేట్ మినిట్స్ అఫ్ మీటింగ్ ) తప్పిదా లను సుప్రీం కోర్టు ద్వారా మరియు, ప్రెసిడెంట్ అఫ్ ఇండియా, మరియు భారత ప్రధాన మంత్రి వారికీ విన్నపం చేసుకొని కొరబోతున్నాము. ఒక కమిషన్ వేయాలని కావున వెంటనే జీవో నెంబర్ 3 రద్దుచేసి ఈ 27 కులాలను తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని, ఇప్పటికే 11 సంవత్సరాలుగా మా యొక్క రిజర్వేషన్ కోల్పోయాము, మా విద్యార్థులు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ కోల్పోయి ఎంతో మంది నష్టపోవడం జరిగింది. ఈ 27 కులాలు ఉమ్మడి రాష్ట్రంలో గత 75 సంవత్సరాలుగా రిజర్వేషన్ పొందుతూ ఉన్నాయి, కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రక్రియ చేపట్టకుండా ఈ కులాల స్థితిగతులు పరిశీలించకుండా కేవలం రాజకీయ దురుద్దేశం తోటి అన గారిని బీసీ వర్గాలను విచ్ఛిన్నం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని జీవో నెంబర్ 3 తీసుకువచ్చి కేవలం 24 గంటల్లోనే ఈ జీవో అమలు చేయడం జరిగింది. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం, విభజన చట్టం ఎక్కడ కూడా ఈ కులాలను తొలగించాలని ఒప్పందం జరగలేదు ఎన్నో సంవత్సరాలుగా రాజ్యాంగబద్ధంగా బీసీ రిజర్వేషన్ పొందుతున్నటువంటి మా 26o1 కులాలను నిర్దాక్షిణ్యంగా బీసీ జాబితా నుండి తొలగించడం చాలా దారుణం, ఓబీసీ జాబితాలో కూడా మా యొక్క రిజర్వేషన్ కోల్పోవడం చాలా బాధాకరం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ 27 కులాలను బీసీలో, కలుపుతామని హామీ ఇవ్వడం జరిగింది ఈ పార్టీ తమ మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని పెట్టడం జరిగింది కానీ ప్రభుత్వము వచ్చే 18 నెలలు దాటినా కూడా ఇంకా ఈ ప్రక్రియ పూర్తికాలేదు ఇది చాలా బాధాకరం, ఇప్పటికే విద్యార్థులు భారీగా నష్టపోయారు కనీసం ఈ సంవత్సరం విద్యా సంస్థల ప్రారంభంలో అయినా మాకు ఈ రిజర్వేషన్ కల్పించి పేద విద్యార్థులను ఆదుకుంటారని తెలంగాణ ప్రభుత్వాన్ని మేము వేడుకుంటున్నాం, రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని నమ్మకంతో ఇంతవరకు వేచి ఉన్నాం, వెంటనే జీవో నెంబర్ 3 రద్దుచేసి 27 కులాలను బీసీ జాబితాలో చేర్చవలసిందిగా మేము కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీరా కుమార్ ప్రెసిడెంట్, లక్ష్మీ నారాయణ చీఫ్ వైస్ ప్రెసిడెంట్, కే.వి.రావు వైస్ ప్రెసిడెంట్, సాయి కృష్ణా వైస్ ప్రెసిడెంట్, లక్ష్మి నారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్, భాస్కర్ రావు అడ్వైసర్, రమాదేవి సెక్రెటరీ, డా.రమ్య శ్రీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సూర్య చందర్ రావు ఆర్గనైజింగ్ సెక్రెటరీ